మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 204 | 30 గురువారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం,

### ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు

## రైతులను మళ్లిస్తున్నాం

బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్

**హైదరాబాద్,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళా ఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు.



## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

## కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎలాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ఎస్ఐఆర్ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది.

## గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

- ఉత్పాదక సామరథ్యం మెరుగు పర్చాలి
- చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ కమిటీతో సిఎస్ చర్చలు

**హైదరాబాద్,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతో పాటు చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.





## ఖర్గే వ్యాఖ్యలను తిప్పికొట్టిన జెపి నడ్డా

- పోలీసులు చట్టప్రకారమే వ్యవహరించారు

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

దిల్లీలో నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుబట్టారు. ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడుతూ.. అణచివేతకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్రమంత్రి జేపీ నడ్డా స్పందిస్తూ.. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు తాను కూడా చాలాసార్లు అరెస్టయినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ విధించినప్పుడు పోలీసులు తనను తరగతి గదిలోనే అరెస్ట్ చేశారని వెల్లడించారు. సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే ఏ విద్యార్థి అయినా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శాంతిభద్రతలను కాపాడటానికి, ఆందోళనకారులను అదుపు చేయడానికి పోలీసులు చట్ట ప్రకారమే వ్యవహరించారని నడ్డా పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. సీజేపీకి మద్దతుగా ఆందోళనల్లో పాల్గొన్నందుకు పోలీసులు బుధవారం సీపీఎం ఆఫీస్‌పై దాడి చేశారని ఆ పార్టీ ఎంపీలు చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రి ఖండించారు. దీంతో రాజ్యసభలో కొంతసేపు గందరగోళం నెలకొంది.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి

ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం

ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం

దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే చర్య

ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు, రివార్డులు

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్య క్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం

దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు

ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు.





## పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే దిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి.

మిగతా 2లో

రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు

ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు...

భావ వ్యక్తీకరణ

పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు

యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం

విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం

పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్

బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా

02



## వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

జాతీయ గేయం వందేమాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్-1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

పర్యావరణ అనుముతులు చెల్లుబాటు

సుప్రీంకోర్టులో ఉపశమనం

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలోని పాలమూరు -రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.



# రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**

రెబ్బెన: రెబ్బెన మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బుధవారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ గౌడ్‌ను అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో మండల కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మండలంలో వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా బీఎల్‌ఏలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ నాయకులు పనిచేయాలని సుగుణక్క పిలుపునిచ్చారు. నూతన మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి గాదెవేణి మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె ప్రకాష్ రావు గారు,జిల్లా అధికార ప్రతినిధి దుర్గం రవీందర్ గారు,జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి గౌడ్ గారు,సర్పంచులు పాలగాని బుచ్చక్క, పర్వతాలు దుర్గం సంధ్య మహేష్ ,పూదరి లక్ష్మి పురుషోత్తం,మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ గారు, మాజీ ఎంపిటిసి మద్దెల సురేందర్, ఐ ఎన్ టి యు సి నాయకులు సంఘం ప్రకాష్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం పోశం ఎర్రం తిరుపతి, వార్డ్ సభ్యులు పస్తం రాజు బానోత్ రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు కమల్ నాథ్ రెడ్డి, ఎలగల సాయి, కృష్ణ, రాము, భానుచంద్ , మండల ఉపాధ్యక్షుడు అన్నా చిటంగుల సంజయ్,పార్వతి,సాయి రవి,దిలీప్ బి ఎల్ ఎ సూపర్వైజర్లు జాడి ప్రసాద్, ఎర్ర సంతోష్ సిరిసింగుల రాజన్న, ప్రభాకర్ రావు, నాయకులు లింగంపల్లి ప్రభాకర్ అజ్మీరా బలరాం నాయక్,అన్నం రమేష్, ఆనందరావు,సంతోష్ బాబు గుడిసెల వెంకటేశ్వర గౌడ్,గుండ రవి గౌడ్,గుండా రవి గౌడ్ దాసరి సాంబ గౌడ్, దేవరకొండ సంతోష్ గౌడ్, నంది శీను, బి ఎల్ ఎ లు జాడి కిషోర్, సిరికొండ జనక్ ప్రసాద్ పాల్,తీయ రవి, బాలు నాయక్ ,జాడి తిరుపతి,పల్లె శ్రీనివాస్, గజ్జల సృజన్ ,నీలయ్య నాగరాజు,రాజశేఖర్, చంద్రశేఖర్,నవీన్,వడయి నగేష్ ఇటుక్, కాంగ్రెస్ నాయకులు మహేష్ రెడ్డి, కిషోర్ సిద్ధంకి,సత్తయ్య, మిథున్, విశ్వాస్, శంకర్, నంది శ్రీనివాస్,మడే పోశం,కాంగ్రెస్ మహిళ నాయకులు అడప విమల,కుసుమ,విజయ పద్మ వార్డ్ మెంబర్ జూపాక,రాజేశ్వరి, అంబాల కల్పన, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరెక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# గురుపౌర్ణమి సందర్భంగా సాయిభోజన్

## - కర్షల ఘట్టం గ్రామంలో గిరిజనులకు అన్నదానం

## - బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమము

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 జూలై( నేషనలిస్ట్ వాయిస్ )**

గురు పౌర్ణమిని పురస్కరించుకుని బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలం కర్షల ఘట్టం గ్రామంలో బుధ వారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గిరిజనులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజనులు అన్నార్తులు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**సాయినాథుని ఆశీర్వచన.. బాయిజమ్మ ఆలోచన.. ట్రస్ట్ వారి ఆచరణ..**

ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని, సేవా మార్గాన్ని బోధించిన సాయినాధుని ఆశీర్వాదంతో.. మరియు ఆకలితో అలమటించే సాటివారి కడుపు నింపాలనే బాయిజమ్మ ఆలోచనతో వారి మార్గంలో నడుస్తూ, జ్యోతిర్ వాస్తు సేవా కార్యక్రమాలను ఆచరిస్తున్నట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. వివిధ పండుగలను మరియు ప్రత్యేక దినోత్సవాలను పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిత్య అన్నదానం తో పాటు వారం వారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహా అన్నదానం మరియు పలు సందర్భాలలో గిరిజన మరియు కడు పేదరిక గ్రామాలలో అన్నదానం, దుప్పట్ల పంపిణి, బట్టల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

**అన్నదానం చేద్దాం.. కలిసిరండి**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి

మొదటిపేజీ తరువాయి



శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ, నల్ల శ్రీనివాస్, దొంగల మధుకర్, గోనే శ్రీనివాస్, కాంపల్లి త్రయాక్షర్, సేవకులు గుర్రాల వెంకటేష్, కూరపాటి సిద్దార్థ, రాజారపు నరేష్, గాదె సతీష్, పోతురాజుల తిరుపతి ,ఎండి యూసఫ్, డాక్టర్ పేరం రమేష్ గ్రామ పెద్దలు పెంద్రం రామ్ పటేల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం గురువారం సచివాలయం లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చెరకు రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం 7 కర్మాగారాలు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. రి పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 2026?27 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. మావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ, చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత రైతులకు ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు. చెరకు ద్వారా చక్కెరతో పాటు ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

# వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

ఇటీవల ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పదే పదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలె బిల్లుపై మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి, దోషులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు.

మొదటిపేజీ తరువాయి

# ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ నిరుద్యోగుకలు శుభవార్త

**హైదరాబాద్,జూలై29నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ÷ర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ రైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

మొదటిపేజీ తరువాయి

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇ కపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు.

# 38 కేసుల్లో లభించిన 63.621 కిలోల గంజాయి, 1 గంజాయి మొక్క దగ్ధం

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన లి38 కేసుల్లో స్వాధీనం చేసుకున్న లి63 కిలోల 621 గ్రాముల గంజాయి, 1 గంజాయి మొక్కను (బుధవారం) ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ గారి సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్ జి , వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు రఫీక్ , శ్రీలత ,ఆర్ఐలు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి మరియు ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

## - మొక్కలు నాటిన విసిహెచ్ గ్రూప్ సభ్యులు

**పటాన్ చేరు/ నేషనలిస్ట్ వాయిస్:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుదాం అని విసిహెచ్ గ్రూప్ సభ్యులు అన్నారు. విసిహెచ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. భూమండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ మీసేవ, సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, పవన్, రాజు, వీర్, వికాఫ్, విసిహెచ్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# తాడూరులో నూతన తహసీల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన ప్రతిపాదనలు వెంటనే పంపించాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్‌కర్నూల్, జూలై 28 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 644లో ఉన్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిని సందర్శించి, కార్యాలయ నిర్మాణానికి అనుకూలత, రవాణా సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పరిపాలనా సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాడూర్ మండల ప్రజలకు అన్ని రెవెన్యూ సేవలు ఒకేచోట, సౌకర్యవంతమైన వాతావరణంలో అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.కార్యాలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలానికి సంబంధించిన భూ వివరాలు, సాంకేతిక అంశాలు, అవసరమైన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే ఉన్నతాధికారులకు పంపించాలని, నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అమలుపై తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్నికల జాబితాల డిజిటలైజేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తయిందని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. సంబంధిత రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రక్రియకు సంబంధించిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.
అనంతరం తాడూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలు ఎక్కడా నిలిచిపోకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడూరు తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీలతో కీలక సమీక్ష

### 100 శాతం ఈఎఫ్‌ల డిజిటైజేషన్ లక్ష్యంగా అధికారులకు దిశానిర్దేశం

### ఓటరు జాబితా సవరణలో వేగం పెంచాలి: శిక్షణ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

### ఎస్ఐఆర్ పనులు పారదర్శకంగా పూర్తి చేయాలి: ఆర్డీవో: వందనపు. శ్రీదేవి

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం జూలై 29**

మునుగోడు (93) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై చండూరు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శిక్షణ కలెక్టర్ నెలటూరు శ్రీకాంత్ రెడ్డి (ఐఏఎస్) చండూరు ఆర్డీవో,ఈఆర్‌వో (93-మునుగోడు) వందనపు శ్రీదేవి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని ఏఈఆర్‌వోలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ల (ఈఎఫ్ఎస్) 100 శాతం డిజిటైజేషన్,ఏ ఎస్ డి (హాజరు కాని వారు/ఇతర ప్రాంతానికి మారిన వారు/నివాస మార్చుకున్న వారు/మరణించిన వారు) జాబితా తయారీ,డి ఎస్ ఈ ల (నకిలీ నమోదులు / సారూప్య నమోదులు) ప్రాసెసింగ్, అలాగే పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పనుల పురోగతిని అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ నెలటూరు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న డిజిటైజేషన్ పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో,ఈఆర్‌వో శ్రీదేవి మాట్లాడుతూ,రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా సహకరించాలని కోరారు.ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం అధికారులు,రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.





సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# వర్షాభావం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు పాటించాలీ - ఎఇఓ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29**

రఘునాధపాలెం మండలం వేపకుంట్ల గ్రామం. బుధవారం గ్రామంలో గ్రామ సర్పంచి రమాదేవి రాజా ఆధ్వర్యంలో ఎల్ నో ప్రభావంతో ఈ సంవత్సరం అనుకూలంగా వర్షపాతం సూచనలు లేనందున రైతులు వేసే పంటలు జాగ్రత్తగా వహించాలని ఏ ఈ ఓ తెలియజేశారు అలాగే రైతుల ఇబ్బంది పడకుండా చేసే పంటలు వర్షాకాలం అనుకూలంగా వర్షాలు లేనందున పంటలు అనేది తక్కువగా వేయాలని చెప్పారుగ్రామ పంచాయతీ కార్యదర్శి అనీలుఅలాగే గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి ఇంకుడు గుంట తీయాలని తెలియజేశారు అలాగే ఇంటి ఆవరణంలో నిల్వ ఉన్న నీటిని ఇంకుడు గుంటలోకి అమర్చాలని ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలకు తెలియజేశారు గ్రామ పెద్దలు యువకులు పాల్గొని గ్రామ ఉపసర్పంచ్ అశ్విని , వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు, రాజా, సందీప్, కోటేశ్వరరావు, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు




# రోటి గూడ బండొర్రె బ్రిడ్జి నిర్మాణం ఏమైంది ఎమ్మెల్యే

## - హామీ ఇచ్చి సంవత్సరం దాటినా కలగానే మిగిలిన వంతెన పనులు.

## - నీరటి రామ్ ప్రసాద్పటేల్, రాష్ట్రఅధ్యక్షుడు-ఎన్ఎస్ ఎ ఫ్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 జూలై (నేషనలిస్ట్ వాయిస్)**



ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గత వర్ష కాలంలో రొటిగుడా ప్రధాన రహదారి బండొర్రె బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం కావస్తున్నా కూడా బ్రిడ్జి ప్రారంభించాలనే ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రాంప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పనులు పూర్తి చేయడం మాట పక్కన పెడితే మళ్లీ చిన్నపాటి వర్షానికే ఈరోజు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, రొటిగుడా ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యతో బాధపడుతున్నా కూడా పాలకులకు గ్రామ ప్రజల బాధలు కనబడకపోవడం విడ్డురంగా ఉందని ఆరోపించారు.చిన్నపాటి వర్షానికి గ్రామ ప్రజలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, గత సంవత్సరంలో గోదావరి నది ఉప్పొంగడంతో ఎటు వెళ్లడానికి దారి లేక చింతాగూడ కు పొలాల గుండా నడిచి వెళ్లి తలదాచుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని, లేని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. హెచ్చరించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ సాయిబాబా ఆలయంలో డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క ప్రత్యేక పూజలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 జూలై (నేషనలిస్ట్ వాయిస్)**



గురు పౌర్ణమి పుణ్య దినాన్ని పురస్కరించుకొని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆశీస్సులు తీసుకుని జిల్లా ప్రజలు సుఖశాంతులతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరింత ముందుకు సాగాలని, రైతులు, గిరిజనులు, పేద ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు సుగుణక్కకు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపర్తి మురళి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గాదవేణి మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, రాము, బిల్లా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని

**పటాన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**

పటాన్చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్ధనూరులో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొని.. స్వామివారిని దర్శించుకున్న పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ మహిపాల్ రెడ్డి . అనంతరం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.



# నామ తల్లిదండ్రుల స్మృతి వనాన్ని సందర్శించిన లెఫ్టినెంట్ గవర్నర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29**

జమ్మూ & కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం పర్యటన లో భాగంగా రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ఉన్న నామ ముత్తయ్యవరమ్మ స్మృతివనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు నామ ముత్తయ్య, వరమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి, నామ ముత్తయ్యవరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి అందించిన సేవల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడ ప్రదర్శించిన అరుదైన చిత్రాలను పరిశీలించారు. ఆ గ్యాలరీ ఫోటోల విశేషాలను నామ సోదరుడు సీతయ్య వివరించారు. స్మృతివనంలో ఏర్పాటు చేసిన మొక్కలను, పరిసరాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం అక్కడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు.



# ఆల్మట్టి వరద జలాలను సద్వినియోగం చేసుకోవాలి - మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్, జూలై 28 నేషనలిస్ట్ వాయిస్**



ఆల్మట్టి నారాయణపూర్ రిజర్వాయర్ల నుంచి దిగువకు వస్తున్న వరద జలాలను వృథా కాకుండా జూరాల, నెట్టెంపాడు, భీమా రిజర్వాయర్లలో నిల్వ చేసి చెరువులు, కుంటలు నింపేలా తక్షణ చర్యలు చేపట్టాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సాగునీటి పారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్ కు సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి కొరత తలెత్తే అవకాశం ఉన్నందున ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. వరద జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా జలాశయాల్లో నిల్వ చేయడంతో పాటు చెరువులు, కుంటలను నింపే కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వరద ప్రవాహాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు

# విబిజి రామ్ జి పథకంలో 'జలసిరి' ప్రత్యేక గ్రామసభ

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు/మర్రి గూడెం మండలం జులై 29**

గ్రామాల్లో భూగర్భ జలాల పెంపు,నీటి పొదుపు ధ్యేయంగా నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో విబిజి రామ్ జి పథకంలో భాగంగా "జలసిరి" కార్యక్రమంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు,స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ మాట్లాడుతూ..గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించడానికి,భూగర్భ జల మట్టాలను పెంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఖచ్చితంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు తమ వ్యవసాయ భూములలో ఫార్మ్ పాండ్స్ (పంటకుంటలు) తవ్వుకోవాలని,బోర్ వెల్ రీఛార్జ్ పనులు చేయించుకోవాలని కోరారు. "నీటిని ఆదా చేయండి – భవిష్యత్తును కాపాడండి" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను ఒక ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతలు,సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తు గ్రామసభకు హాజరైన మహిళా పోలీస్ అధికారి గ్రామ ప్రజలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను ఆమె వివరించారు. యువత, గ్రామ ప్రజలు మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,లేనిపక్షంలో జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జనాగం నర్సమ్మ, వార్డుల సభ్యులు,మహిళా సంఘాల వీఓ, వీబీకే, అంగన్‌వాడీ టీచర్లు,గ్రామ మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధికి,నీటి సంరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తీర్మానించారు.





# మహబూబ్ అలీ కి నివాళ్ళు అర్పించి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29**

బుధవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డు కి చెందిన మొహమ్మద్ రజబ్ అలీ కుమారుడు మహబూబ్ అలీ(37) సుధీర్ఘ కాలం గా అనారోగ్య కారణం గా మంచంలో ఉంటూ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. మహబూబ్ అలీ మరణ వార్త స్థానిక నాయకుల ధ్వారా తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి అంజలి ఘటించి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి. మహబూబ్ అలీ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం గా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు కళ్లెం శేషి రెడ్డి, స్థానికులు షాబాదు కరుణాకర్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి

**గేదెల పెంపకంతో పాటు పశుగ్రాస సాగుపై రైతులు దృష్టి సారించాలి,**

**పాల ఉత్పత్తుల ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి,**

**పాడి రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**

**నాగర్‌కర్నూల్, జూలై 29, నేషనలిస్ట్ వాయిస్**

రైతులు కేవలం పంటల సాగుపైనే ఆధారపడకుండా వ్యవసాయానికి అనుబంధ రంగమైన పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి రైతు వేదికలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పాడి రైతులకు సీడ్ ఫామ్ వారి సౌజన్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో పాడి పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, తక్కువ నీటితో పెరిగే గడ్డి రకాలను సాగు చేయడం, పశుగ్రాస నిల్వ పద్ధతులు, పాడి పరిశ్రమలో శాస్త్రీయ యాజమాన్యంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ఒః. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, పశుపోషణ, కోళ్ల పెంపకం వంటి రంగాలు రైతు కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని అందించడంతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పిస్తాయని, పంటల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు పాడి పరిశ్రమ రైతు కుటుంబాలకు నిత్య ఆదాయ వనరుగా నిలుస్తుందని, ముఖ్యంగా గేదెల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టి పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా అధిక లాభాలను ఆర్జించే అవకాశం ఉందని, పాడి పశువుల పెంపకంతో పాటు వాటికి అవసరమైన పచ్చిగడ్డి, పశుగ్రాసాన్ని రైతులు తమ సొంత వ్యవసాయ భూముల్లోనే సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాడి పరిశ్రమలో విజయం సాధించాలంటే గేదెలకు నాణ్యమైన ఆహారం, సమతుల్య పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, సకాలంలో వైద్య సేవలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పశుగ్రాస కొరత రాకుండా రైతులు తమ వ్యవసాయ పొలాల్లోనే నాణ్యమైన గడ్డి రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా తక్కువ నీటితో పెరిగే పశుగ్రాస పంటలను ఎంచుకొని సాగు చేస్తే పశువులకు సంవత్సరం పొడవునా పచ్చిమేత అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తుగా పశుగ్రాస నిల్వలను సిద్ధం చేసుకోవాలని, పచ్చిగడ్డిని సైలేజ్ రూపంలో భద్రపరచడం వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఇలా చేయడం ద్వారా ఎండాకాలంలో కూడా పశువులకు మేత కొరత లేకుండా చూసుకోవచ్చని అన్నారు. రైతులు అధిక పాల దిగుబడినిచ్చే గేదెలను ఎంపిక చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం చేపట్టాలని, పశువులకు అవసరమైన టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. పాల ఉత్పత్తుల నాణ్యత పెరిగితే మార్కెట్‌లో మంచి ధర లభించడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక సంక్షేమ, ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని, పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే సేవలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు గ్రామస్థాయిలో రైతులకు సాంకేతిక సలహాలు, శిక్షణ కార్యక్రమాలు, పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అవగాహన ఏర్పాటు చేసిన సంస్థను కలెక్టర్ అభినందించారు. అన్ని మండలాల్లోని రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పించేలా ముందుకు రావాలని కలెక్టర్ సందర్భంగా సంస్థ ప్రతినిధులను కోరారు. సీడ్ ఫామ్‌కు చెందిన నిపుణులు రైతులకు పశుగ్రాస సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలు, అధిక దిగుబడినిచ్చే గడ్డి రకాలు, విత్తనాల ఎంపిక, సాగు నిర్వహణ, మేత నిల్వ పద్ధతులు, సైలేజ్ తయారీ, హైడ్రోపోనిక్ ఫోడర్, పాడి పశువుల సమతుల్య పోషకాహారం, పాల ఉత్పత్తి పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సవివరంగా వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమానికి హాజరైన రైతులు పాడి పరిశ్రమను లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పశుగ్రాస నిర్వహణ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ లచ్చిరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఫామ్ నిపుణులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన పాడి రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాస, పాఠశాలలో ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 29 జూలై (నేషనలిస్ట్ వాయిస్)**

ఆదిగురువు వేద వ్యాసుడు పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే గురు పూర్ణిమ వేడుకలు వ్యాస స్కూల్ నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. గురువు స్థానం సమాజంలో అత్యున్నతమైనదనీ, తల్లిదండ్రులు జన్మనిస్తే, ఆ జన్మకు సార్థకతను చేకూర్చే మార్గాన్ని గురువు చూపిస్తారనీ,.గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అని శ్లోకం చెబుతుంది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పోలుస్తారు..సమాజంలో ఉన్న చీకటిని తొలిగించి వెలుగుని నింపే అత్యంత పవిత్ర స్థానంలో ఉన్న గురువులకి ఎంతో ముఖ్యమైన గురుపూర్ణిమ వేడుకలు వ్యాస స్కూల్ నందు తల్లితండ్రులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్నివ్యాస స్కూల్ చైర్మన్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ గైక్వాడ్ వృషాలిని చోర్ గావ్ కి చెందిన తల్లితండ్రులు నర్చొడ్, గోపాల్, అంధు, నానాక్,లతో పాటు టీచర్స్ తిరుమల,మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.



# భీమా స్టేజి2 నుంచి సాగునీటి విడుదల!!

**92 వేల ఎకరాలకు అందనున్న సాగు నీరు**

**కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు నిజమైన భరోసా!!**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి!!**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దేవరకద్ర శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి బుధవారం భీమా స్టేజి2 నుంచి దిగువ ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భీమా స్టేజి2 ద్వారా సుమారు 92 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అంద నున్నదని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోయినా, రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటిని విడుదల చేసిందన్నారు. రైతుల పొలాలు పచ్చగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని, అవసరమైన మేరకు నీటి సరఫరా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి సహాయం, రుణమాఫీ, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. నేడు భీమా స్టేజి2 ద్వారా రైతులకు అందుతున్న సాగునీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ఫలితమే అని గుర్తు చేశారు. దూరదృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేటికీ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోందని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త సాగునీటి ప్రాజెక్టును కూడా నిర్మించని నాయకులు నేడు సాగునీటి గురించి మాట్లాడడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే నీళ్లు విడుదలవుతుంటే, వాటి ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. రైతుల కోసం శాశ్వత ఆలోచన, అభివృద్ధి దృష్టి, కార్యాచరణ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని, బీఆర్ఎస్ పాలనలో ప్రచారం ఎక్కువ పని తక్కువగా సాగిందని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలు కాదు, చేతల్లో చూపిస్తూ రైతుల కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, సాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమని, ప్రతి ఎకరాకు నీరు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో బీజేపీ నేతల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ సర్వే పరిశీలన

**- ముఖ్య అతిథి గా పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**

**నార్సింగి,జూలై 29, ( నేషనలిస్ట్ వాయిస్).**

రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ బూత్‌లలో అధిక శాతం ఓట్లు నమోదయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన బీఎల్ఓ కేంద్రాలను ఆయన సందర్శించి, సర్వే పురోగతిని, ఓటరు నమోదు వివరాలను పరిశీలించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ హక్కును విధిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో నిబద్ధతతో సేవలందిస్తున్న బీఎల్ఓల పనితీరును ఆయన కొనియాడారు. తదనంతరం మణికొండ బీజేపీ కార్యాలయంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, సీనియర్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి. రవికాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. వినోద్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జై సిద్ధప్ప, జై లక్ష్మి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు సిహెచ్. ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ సంగీత, సరస్వతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, డి. రాజేష్, బి. శివ కుమార్, బి. శంకర్, బి. శివ రఘు, సతీష్, కురుమ రమేష్, కందుల శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, కాశీనాథ్, సదానంద్, మోహన్ సింగ్, రాము, భారతి, హంసరాజ్, వెంకటాచారి, రమణ, చిరంజీవి తదితర బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ

**శివరాంపల్లి : నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా నిలుస్తూ తమవంతు సామాజిక బాధ్యతగా స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ లను పంపిణీ చేయడం అభినందనీయమని రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం శివరాంపల్లి దళిత బస్తీ వీకర్ సెక్షన్ కాలనీలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు హైదరాబాద్ మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సాయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో, వారికి తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు హైదరాబాద్ మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను నాయక్,నర్సింహా చారి, కిరణ్, మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు మహేందర్, ఇందిరా, గౌతం, దినేష్ మహేష్ నాయకులు మాదూరి ప్రభాకర్ రెడ్డి, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి..

# - రెండు రోజుల్లో లోపాలన్నీ సరిదిద్దాలి

బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలి

ఓటరు జాబితాకు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు వివరించాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**కరీంనగర్ , బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 29**

: ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు మరికొద్ది రోజులే మిగిలి ఉన్నందున ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాల్లోని లోపాలను వెంటనే సరిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు కేవలం నాలుగు నుంచి ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో జరిగిన పొరపాట్ల కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని, యాదృచ్ఛికంగా పరిశీలనలు నిర్వహించి మరో రెండు రోజుల్లో అన్ని లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం కూడా తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా, 80 నియోజకవర్గాల్లో 90 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తైనట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, ఈ విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే ఖండించాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని, పోలింగ్ స్టేషన్‌ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్‌ఏలు)



అందజేసి వారి సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు.

**జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతి వివరాలు**

**వెల్లడించిన కలెక్టర్**

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాటాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. జిల్లాలో బీఎల్‌వోల ద్వారా 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఇప్పటివరకు 81.27 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అన్నారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సూరాపూర్ శివారు లో సాగు చేసిన పత్తి పంట మండల వ్యవసాయ అధికారి అనిల్

**నాగర్‌కర్నూల్, జూలై 29,నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల పరిధిలో సూరాపూర్ శివారు లో సాగు చేసిన పత్తి పంట ను మరియు వరి నారు మడి నీ మండల వ్యవసాయ అధికారి అనిల్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్ కుమార్ సందర్శించి తగు సూచనలు ఇవ్వటం జరిగింది . ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువ ఉన్నందున ఎకరాకు 6 -8 పసుపు జిగురు అట్టలు పెట్టుకోవాలని పెట్టుకోవాలని అలానే గులాబీ రంగు పురుగు నివారణకై ఫిరామోన్ ట్రాప్స్ అమర్చు కోవాలని సూచించడం జరిగింది . రసం పీల్చే పురుగుల నివారణకై ఫిప్రోనిల్ -400 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. వరి నారు పీకే వారం రోజుల ముందు 800 గ్రాములు కార్బోఫురాన్ గుళికలు ఇసుకలో కలిపి చల్లుకోవాలని ఇలా చెయ్యటం వలన ప్రధాన పొలం లో వచ్చే మొవ్వ పురుగు ఉధృతి నీ తగ్గించు కోవొచ్చని సూచించడం జరిగింది. ఆరు తడి పంటలు సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్ కుమార్, రవి, రైతు మాధగౌని సునీత, ప్రవీణ్ పాల్గొన్నారు..



## తుంగతుర్తిలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ /తుంగతుర్తి**

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కత్తుల నవ్య (కత్తుల వెంకన్న భార్య) నివాళి కార్యక్రమంలో భాగంగా, ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు (తుంగతుర్తి 2వ వార్డు మెంబర్), 50 కేజీల బియ్యం, అందజేయడం జరిగింది. 5000 రూపాయలు బొంకూరి సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల రాంబాబు తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు గునిగంటి రమేష్ రామాలయ గుడి డైరెక్టర్ ఆకారపు భాస్కర్ దేవరపు రమేష్ మెకానిక్, బొంకూరి రవి బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, కొండగడుపుల నవీన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో మందుల ప్రభాకర్, మరికంటి హరికృష్ణ, తడకమల్ల సైదులు, మల్లెపాక సైదులు, బొంకూరి వెంకటేష్, బొంకూరి రాములు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## నకారా స్ఫూర్తితో పెన్షనర్లంతా ఐక్యంగా ఉద్యమించాలి

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29:**

దివంగత ధర్మసూద్ నకారా ఉద్యమ స్ఫూర్తితో నేటి పెన్షనర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్‌ఈఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు పిలుపునిచ్చారు. ధర్మసూద్ నకారా వర్ధంతి సందర్భంగా మంగళవారం ఖమ్మంలోని పెన్షనర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నకారా సాధించి పెట్టిన పెన్షన్ హక్కులను నేటి ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, పెన్షనర్లను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, మార్గదర్శకాలు విడుదల చేయకుండా, ఆసుపత్రుల జాబితా ప్రకటించకుండా, వెబ్‌సైట్‌ను సక్రమంగా నిర్వహించక పోవడంతో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండు నెలలుగా పెన్షన్ నుంచి ప్రీమియం మినహాయించినప్పటికీ ఇప్పటివరకు ఆరోగ్య కార్డులు అందించకపోవడం బాధాకరమన్నారు.అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలు అమలు కాకపోవడంతో పలువురు పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్లందరూ ఐక్యంగా ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. పూర్ణచంద్రరావు, జిల్లా కార్యదర్శి టి. జనార్దన్, నగర శాఖ నాయకులు ఎస్. సత్యనారాయణ, రమణ యాదవ్, వెంకటేశ్వర్లు, ఎం. శంకరరావు, సీహెచ్. రాంబాబు, రామస్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## 9 వార్డులో మన ఓటు మన హక్కు ఎమ్మెల్యే,డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్‌కర్నూల్, నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేట ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇన్చార్జి రాములు గారి నాయకత్వంలోప్రతి ఒక్కరు ఓటరు గడపగడప తిరిగి వారికి తెలియపరచి మీకు ఇచ్చినటువంటి ఓటర్ పేపర్ను త్వరగా మీరు ఓటునమోదు చేసుకోవాలి అని తెలియపరచి మన ఓటు మన బాధ్యత అని చెప్పి ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి ఓటును నమోదు చేసే విధంగా చర్యలు చేపడుతున్నాము డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచన కాబట్టి 9వ వార్డు ఇంచార్జ్ రాములు కొండూరు శేఖర్ భరత్ కుమార్ మహబూబ్ అలీ రాజగోపాల్ నయుశీ. బి ఎల్ ఓ పాల్గొనడం జరిగినది



## పదోన్నతి ఒక గౌరవం ప్రజాసేవలో మరింత బాధ్యతగా సేవ చేయాలి

### - జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

- హెడ్ కానిస్టేబుల్ హోదా చిహ్నాలు అలంకరించి అభినందనలు తెలిపిన ఎస్పీ
- పోలీసు శాఖ ప్రతిష్ఠను నిలబెట్టే ఆదర్శ అధికారులుగా ఎదగాలని సూచన

క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సూచన

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పోలీసు శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడమే కాదు. ప్రజల భద్రత, న్యాయం, సేవ పట్ల మరింత అంకితభావంతో ముందుకు సాగే బాధ్యతను స్వీకరించినట్లేనని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ కు చెందిన కానిస్టేబుళ్లు రాజ గౌడ్, నాగేశ్వరరావు, పానుగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన లక్ష్మీ నర్సమ్మ, రాంగోపాల్ వర్మ, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు చెందిన నాగరాజు, బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వారికి హెడ్ కానిస్టేబుల్ హోదా చిహ్నమైన బ్యాడ్జీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని పేర్కొన్న ఎస్పీ, ప్రజలకు క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా మార్పు మాత్రమే కాదు సమాజం, శాఖ మరియు ప్రజలు మనపై ఉంచిన విశ్వాసానికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపు. ప్రతి పదోన్నతి కొత్త బాధ్యతలను, మరింత జవాబుదారీతనాన్ని, ఉన్నతమైన సేవా ప్రమాణాలను గుర్తు చేస్తుంది. హోదా పెరిగిన కొద్దీ ప్రజల పట్ల మన బాధ్యత, విధి పట్ల నిబద్ధత, చట్ట పరిరక్షణలో మన పాత్ర కూడా మరింత విస్తృతమవుతుంది. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కులను పరిరక్షించడం పోలీసు శాఖ యొక్క అత్యున్నత కర్తవ్యం. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేస్తూ, ప్రజలతో మర్యాదగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ప్రజల విశ్వాసం, వారి ఆశీర్వాదం, వారు ఇచ్చే గౌరవమే పోలీసు ఉద్యోగానికి నిజమైన పురస్కారం. పదోన్నతి పొందిన సిబ్బంది శాఖ ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పనిచేయాలి. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన, సేవా తత్వం, నైతిక విలువలను తమ విధి నిర్వహణలో ప్రతిబింబిస్తూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు



## సర్ ప్రక్రియ 100% శాతం పూర్తి చేయాలి

నియోజకవర్గ వ్యాప్తంగా బిఎల్‌ఏ -2 లతో రివ్యూ సమావేశం...

బిఎల్ ఏ -2 కు ప్రత్యేకంగా కేటాయించిన ఇన్చార్జిలు కీలకంగా వ్యవహరించాలి..

ఓటర్లకు ఈ సందేహాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నివృతం చేసుకోవాలి.

సర్ ప్రక్రియ పై, ఎన్యూమరేషన్ ఫారాల భర్తీపై క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ఓటర్ల సర్వే ప్రక్రియ లో సమయం తక్కువగా ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను పకడ్బందీగా పూరించాలని బిఎల్‌ఎ -2 ప్రతినిధులకు 100% పూర్తి చేయాలని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్‌ఎ -2 లతో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డిసిసి చీఫ్ శివ సేన రెడ్డి లు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఓట్లను తీసేసే కుట్ర బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్నాయని, వారు చేసిన కుట్టలను తిప్పుకొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ లో ఉన్న బిఎల్‌ఏ -2, నాయకులు,కార్యకర్త లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తక్కువ సమయం ఉన్నందున ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. అత్యవసర సమావేశా లు ఏర్పాటు చేసుకొని సమీక్షిస్తూ ముందుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నికార్సైనా ఎస్సీ, ఎస్టి, బిసి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... పార్టీ కోసం ఐక్యతగా పనిచేసినప్పుడే పార్టీ గెలుపు ఆస్కారం ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న బిఎల్‌ఏ -2 లు, ఇంచార్జ్ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పనిచేసిన వారికి సముచితస్థానం కల్పిస్తుందని తెలిపారు. తక్కువ సమయం ఉన్నందున పార్టీలో ఉన్న సీనియర్ నాయకులతో సమన్వయమై సర్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, శరవంద, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, మండలాధ్యక్షులు నక్క రవి కిరణ్, బిఎల్‌ఏ-2, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## తొర్రూరు మండల, పట్టణ బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు జూలై 29(నేషనలిస్ట్ వాయిస్)**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పాలకుర్తి మండల కేంద్రంలో తొర్రూరు మండల, పట్టణ బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ)ల తో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, ఓటరు జాబితా సవరణలు, క్షేత్రస్థాయి సమన్వయంపై బీఎల్‌ఏలకుపలు,మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి బూత్‌లోపార్టీ,కార్యకలాపాలను మరింత చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు నమోదు చేయడం, తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీఎల్‌ఏలు పార్టీకి వెన్నెముకలుగా పనిచేస్తూ ప్రతి బూత్‌లో సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, పట్టణ ఇన్‌చార్జులు, బీఎల్‌ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020)

## 6వ వార్షికోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

- సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఇబ్రహీంపట్నం

**ఇబ్రహీంపట్నం, 29 జూలై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఇబ్రహీంపట్నంలోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఐఐసీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా విధానం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020) 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శేఖర్ బాబు, ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020 యొక్క ముఖ్య లక్ష్యాలు, విద్యా రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, విద్యార్థి కేంద్రిత బోధన, నైపుణ్యాభివృద్ధి, బహుళశాఖల విద్య, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పరిశోధన ఆధారిత అభ్యాసం వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. భారతదేశాన్ని జ్ఞాన ఆధారిత సమాజంగా తీర్చిదిద్దడంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభలకు అనుగుణంగా విద్యను అభ్యసించే అవకాశాలను ఈ విధానం కల్పిస్తోందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నత విద్యను అభివృద్ధి చేయడంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో అకాడమిక్ డీన్లు డా. భరణి సేతుపాండియన్, డా. రాకేష్, అధ్యాపకులు వివిధ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం అమలు ద్వారా ఉన్నత విద్యలో వచ్చే మార్పులు, విద్యార్థులకు లభించే కొత్త అవకాశాల గురించి అవగాహన పొందారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ జి. భాగత్, సెక్రటరీ డా. డి. ప్రదీప్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించ బడింది. ఐసీ కోఆర్డినేటర్ డా. కందె శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయం చేస నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అధ్యాపకులు జాతీయ విద్యా విధానం 2020 పట్ల మరింత అవగాహన పొందారని నిర్వాహకులు తెలిపారు.




## ఫాంపాండ్ స్థలాల పరిశీలన

**పెన్‌పహాడ్, జూలై 29 నేషనలిస్ట్ వాయిస్:**

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టనున్న ఫాంపాండ్ నిర్మాణ స్థలాలను బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, ఫాంపాండ్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ. జానయ్య మాట్లాడుతూ.. రైతులు తమ పొలాల్లో ఫాంపాండ్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలను కాపాడుకోవచ్చని తెలిపారు. భూగర్భ జలాల పెంపునకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, అర్హులైన రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద నిర్మించే ఈ ఫాంపాండ్లు వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. గ్రామాల్లోని రైతులు ఈ పథకంపై అవగాహన పెంచుకుని, తమ భూముల్లో వీటిని నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. గ్రామాభివృద్ధికి, రైతు సంక్షేమానికి తమ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగల షిరిడి సాయి సత్యవ్రతం

**పెబ్బేరు జూలై29 నేషనలిస్ట్ వాయిస్**



ఆషాఢ శుక్ల పక్షం శుద్ధ పూర్ణిమ, వ్యాస పూర్ణిమ(గురు పౌర్ణమి) పురస్కరించుకొని పెబ్బేరు శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయంలో సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాముహిక సాయి సత్య వ్రతం వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం కాగడా హారతి సాయినాథునికి అభిషేకం, గణపతి పూజ, నవగ్రహ పూజ, సాముహిక సాయి సత్య వ్రతం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మీదివేముల గురురాజాచార్యులు, నవీనాచార్యులు మాట్లాడుతూ గురు పౌర్ణమి అనేది భారతీయ సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైనది పర్వదినం ఆషాడం మాస పౌర్ణమి రోజున ఎ మహోత్సవాన్ని జరుపుకుంటే చాలా మంచి జరుగుతుందని తెలిపారు ఈ రోజున మానవులకి జ్ఞానం సంస్కారం ధర్మం ఆధ్యాత్మిక మగాన్ని చూపిస్తుందని తెలియజేశారు మహర్షి వేద వ్యాసుడు ఈ రోజున అవతరించారని విశ్వాసం ఆయన వేదాలను నాలుగు భాగాలుగా విభజించి మహాభారతం, 18 పురాణాలు బ్రహ్మ సూత్రాలు వంటి మహా గ్రంథాలను రచించి ప్రపంచానికి అమూల్యమైన జ్ఞానాన్ని అందించారని తెలిపారు. అందువల్ల ఈరోజును గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి గా పిలువ బడతాయని అన్నారు. శిరిడి సాయిబాబ తన జీవితమంతా గురు సేవ చేసిన సాంప్రదాయాన్ని తన శిష్యులకు కూడా పాటించాలని షిరిడీలో బాబ తన భక్తులకు బోధించినట్లు వారు వివరించారు. గురువు పూజించడానికి వ్యాసుని జయంతి అయినా వ్యాస పూర్ణమ ను మించిన రోజు లేదని బాబా భావించే వారిని ఆరోజునే గురుపూర్ణిమి గా నిర్ణయించారని వారు భక్తులకు బోధించారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు ధరూర్ శ్రీనివాసులు, హనుమంతు రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఎల్లయ్య, శ్రీధర్ గుప్తా, బాలరాజు, వెంకట్రామిరెడ్డి, విజయ్, శ్రీనాథ్, కిషోర్, నాగరాజ్, బసాల వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, ఫోటో అంజి, రమేష్ ఆచారీ, శివ, విష్ణు, నవీన్, ప్రేమ్, మణిసాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్య పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### తాడూరు మండలంలో పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

**నాగర్‌కర్నూల్, జూలై 29,నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని పొందేలా అధికారులు, ఉపాధ్యా యులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. బుధవారం తాడూరు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం, నమోదు వివరాలు, మౌలిక వసతులు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులను ప్రశ్నించి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముందుగా మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మూడో, నాలుగో, ఐదో తరగతుల గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతూ వారి చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సమాధానాలు చెప్పే సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను శ్రద్ధగా వింటూ వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఈరోజు ఉదయం ఇంట్లో ఏమి అల్పాహారం చేసి వచ్చారు? ప్రతిరోజూ అల్పాహారం తీసుకుంటున్నారా? అంటూ అడిగి వారి ఆరోగ్య అలవాట్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఒక్కో విద్యార్థి పేరు, ఏ గ్రామానికి చెందినవారు, ఏ తరగతి చదువుతున్నారనే వివరాలను అడిగి తెలుసుకుంటూ వారితో ఆత్మీయంగా ఎంతో ఆప్యాయంగా ముచ్చటిం చారు. అనంతరం ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడుతూ,డ.. ప్రాథమిక దశలోనే విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేలా బోధన ఉండాలని సూచించారు. చిన్నారుల వయస్సు, మానసిక స్థాయికి అనుగుణంగా సులభమైన పద్ధతుల్లో బోధన కొనసాగించాలని, ప్రతి విద్యార్థి అర్థం చేసుకునే వరకు ఓర్పుతో బోధించాలని, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే వినూత్న బోధనా విధానాలను అమలు చేయాలని తెలిపారు. ఆంగ్ల మాధ్యమ బోధనను సమర్థవంతంగా అమలు చేయాలని, పిల్లలు భయపడకుండా మాట్లాడేలా, చదివేలా ప్రోత్సహించాలని, విద్యార్థుల అభ్యాసంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్లలకు అదనపు బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎంతమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి పాఠశాలకు రావాల్సిన అర్హులైన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరారా లేదా అనే విషయాన్ని కూడా ఉపాధ్యాయులను ప్రశ్నించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు.



భోజనం పరిశుభ్రంగా, నాణ్యతతో, నిర్ణీత మెనూ ప్రకారం అందించాలని, పిల్లల ఆరోగ్యానికి అవసరమైన అన్ని పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంటశాల పరిశుభ్రతతో పాటు తాగునీటి సదుపాయం, పాత్రల పరిశుభ్రత విషయంలో కూడా నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం తాడూరు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి చిన్నారులతో కొంతసేపు గడిపారు. చిన్నారుల హాజరు, నమోదు వివరాలను తన మొబైల్ ఫోన్‌లోని ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పరిశీలిస్తూ నమోదైన వివరాలు ప్రస్తుతం అంగన్వాడిలో సరైనవేనా అని ధృవీకరించారు. హాజరైన పిల్లల పేర్లు, వయస్సు, నమోదు వివరాలను పరిశీలించి సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. పిల్లల ఎదుగుదల నమోదుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పిల్లల బరువుకు అనుగుణంగా ఎత్తు, ఎత్తుకు అనుగుణంగా బరువు నమోదు చేస్తున్నారా? పోషకాహార లోపం ఉన్న చిన్నారులను ప్రత్యేకంగా గుర్తించి పర్యవేక్షిస్తున్నారా? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం నమోదు చేస్తూ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉంచిన పౌష్టికాహార పదార్థాలు, బియ్యం, పప్పులు, కూరగాయలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పిల్లలకు ప్రతిరోజూ తాజా, పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట, పంపిణీ ప్రక్రియలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. చిన్నారులకు కేవలం పౌష్టికాహారం అందించడం మాత్రమే కాకుండా, ఆటల ద్వారా, బొమ్మల ద్వారా, పాటల ద్వారా విద్యను అందించేలా తరగతులు నిర్వహించాలని అంగన్వాడి టీచర్‌కు సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలు పెంపొందే విధంగా బోధన కొనసాగించాలని, ప్రతి చిన్నారి అంగన్వాడికి ఆనందంగా వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, పోషకాహార కార్యక్రమాల ఫలితాలు ప్రతి చిన్నారికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం, పరిశుభ్రత, హాజరు, నమోదు తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల స్థాయి అధికారులు

# వనపర్తి జిల్లాలో 85 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి

### త్వరలో వంద శాతం పూర్తి కానున్న వనపర్తి జిల్లా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 84.12 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బుధవారం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పై రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్.ఐ. ఆర్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం ఓటర్లు 2,75,570 కి గాను వంద శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసి ఇప్పటి వరకు 2,31,808 ఎన్యూమరేషన్ ఫారాలను 84.12 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. రెండు మూడు రోజుల్లో వందశాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ సైతం చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో 1200 ఓట్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ స్టేషన్లు, 2 కి.మీ. కంటే ఎక్కువ దూరం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి రేషనలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు 4,5 రోజులు మాత్రమే మిగిలి ఉందని, వేగవంతంగా పూర్తి చేయాలని అదే సమయంలో తప్పులు లేకుండా ఉండేందుకు




ఈ.ఆర్.ఓ లు ర్యాండం గా తనిఖీలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆర్డీఓ టి. వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29:**

టీఎన్జీవోస్ (డి) కాలనీలోని హరిహర క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో బుధవారం గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందిన అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "గురుపౌర్ణమి ఆధ్యాత్మికత, సేవాభావం, మానవత్వానికి ప్రతీక. అన్నదానం మహాదానం. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ఉద్యోగులు భాగస్వాములు కావడం సమాజానికి ఆదర్శప్రాయమైన విషయం అని పేర్కొన్నారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన దాత కాశబోయిన అనంత రాములు ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు జెడ్.ఎస్. జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కోటపాటి రుక్మారావు తో పాటు కాలనీలోని ఉద్యోగులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం

### బేడ బుడగజంగాల కమ్యూనిటీ హాల్‌కు ఇన్వర్టర్

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29**

గురుపౌర్ణమి సందర్భంగా ఖమ్మంలోని బేడ బుడగజంగాల కమ్యూనిటీ హాల్‌కు బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్వర్టర్‌ను అందజేశారు. పొంగులేటి లక్ష్మారెడ్డి, నాగమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బేడ బుడగజంగాల గురువులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇటీవల ఖమ్మం అసెంబ్లీ పరిధిలోని 22వ డివిజన్ పర్యటన సందర్భంగా బేడ బుడగజంగాల గురువులు, కుల పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కమ్యూనిటీ హాల్‌ను సందర్శించాలని ఆహ్వానించారు. ఆ సందర్భంగా హాల్‌కు ఇన్వర్టర్ అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా, గురుపౌర్ణమి రోజున ఆ అభ్యర్థనను నెరవేర్చారు. ఈ సందర్భంగా కొండపల్లి వెంకటేశ్వర్లు, సిరిగిరి హిందూరాజు, సిరిగిరి రాజు, సిరిగిరి శ్రీను, సిరిగిరి మునుస్వామి, సిరిగిరి పహిల్వాన్, కొండపల్లి గంగరాజు, శిరావతి వాకి మారయ్య, కొండపల్లి గణేష్‌లను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు వీరవెల్లి రాజేష్ గుప్తా, ఖమ్మం ఒకటో పట్టణ అధ్యక్షుడు గడీల నరేష్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు బండ్ల రీగన్ ప్రతాప్, జనార్ధన్, సిరిగిరి శివ, కడుదుల ప్రభాకర్‌తో పాటు పార్టీ నాయకులు, కమ్యూనిటీ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన చర్యలు అవసరం

జాతీయ రహదారులపై ఆక్రమణలను వెంటనే తొలగించాలి,

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి,

జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్, నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రతి అంశం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో సూచించిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివరాలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లా ఐ డి ఓ సి లోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూడ రహదారులపై ఆక్రమణలు, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వంటి కారణాల వల్ల ప్రమా దాలు సంభవిస్తున్నాయని పేర్కొంటూ, వాటి నివారణకు దీర్ఘకాలిక కార్యాచరణతో పాటు తక్షణ చర్యలు కూడా చేపట్టాలని, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి ప్రాంతం గుండా రెండు జాతీయ రహదారులు వెళ్తున్నందున ఆ ప్రాంతంలో రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా నిర్మించిన దాబాలు, దుకాణాలు, ఇతర శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి ఆక్రమణలపై ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా దిశా నిర్దేశక బోర్డులు, హెచ్చరిక సూచికలు, ప్రతిబింబించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర జంక్షన్ల వద్ద బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల అధికారులు గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు తాండ్ర గేట్, తిప్పారెడ్డిపల్లి గేట్, తాండ్రకొండారెడ్డిపల్లి మార్గాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, వేగ నియంత్రణ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే తరహా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీప రహదారిపై ఉన్న ఆక్రమణలను విజయవంతంగా తొలగించి నందుకు మున్సిపల్ కమిషనర్‌ను జిల్లా కలెక్టర్ అభినం దించారు. ఇదే విధంగా జిల్లా వ్యాప్తంగా రహదారులను ఆక్రమించిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలని సూచించారు. అచ్చంపేటలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో, దీనికి శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలపై కలెక్టర్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో నూతన మార్కెట్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని కమిషనర్ వివరించగా, దీనిపై అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కల్వకుర్తి జాతీయ రహదారి బైపాస్‌పై తగినంత వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రివేళల్లో వెలుతురు లేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఈ పనులను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఆర్టీవోను ప్రశ్నించిన కలెక్టర్, అన్ని పాఠశాల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించేందుకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల్లో అవగాహన కీలకమని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలని అన్నారు. ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోటీలు నిర్వహించాలని, విద్యార్థుల ద్వారా కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రత సందేశం చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. జాతీయ రహదారులపై అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, వేగ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల నుంచి నేరుగా జాతీయ రహదారులపైకి వచ్చే వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రహదారి దాటే విధానం, ట్రాఫిక్ నియమాలు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులో అమలు చేయాలని, రోడ్డు భద్రతను జిల్లాలో అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో పని చేస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు శాఖ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడుగా : భూతరాజు శ్రీహరి

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం జులై 29**



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ అధ్యక్షులుగా భూతరాజు శ్రీహరి నీ ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నియమించడం జరిగింది.శ్రీహరి మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీనీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.గతంలో ఏబీవీపీ లో చండూరు టౌన్ సెక్రటరీ గా, బాగ్ కో కన్వీనర్ గా,బాగ్ కన్వీనర్ గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చేసి విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ బిజెపిలో చేరి బిజెపి చండూరు మండల ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా,బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ గా,బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సేవలు అందించడం పట్ల నాపై నమ్మకంతో నాకు పట్టణ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు.నాకు సహకరించిన బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,దోనూరి వీరారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి బొమ్మరిబోయిన రాజు ముదిరాజు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శాగా చంద్రశేఖర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజు యాదవ్,రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సోమ నరసింహ,బొబ్బిలి మనోహర్ రెడ్డి,బిజెపి చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,జిల్లా నాయకులు నకరికంటి లింగస్వామిగౌడ్,అనేపర్తి యాదగిరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జలసిరి కార్యక్రమంపై రంగాపూర్ గ్రామంలో గ్రామసభ

**ఇబ్రహీంపట్నం, 29 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, రంగాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ అధ్యక్షతన జలసిరి కార్యక్రమంపై అవగాహన గ్రామసభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా వీబీజే. రామ్‌జీ, ఈసీ. విమల, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తు తరాల కోసం భూగర్భ జలాలను పెంపొందించేందుకు వృధాగా ప్రవహిస్తున్న వర్షపు నీటిని భూమిలోకి పంపేందుకు చేపట్టాల్సిన చర్యలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు వ్యక్తిగత ఇంకుడు గుంతలు ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి.సామూహిక ఇంకుడు గుంతలు ప్రభుత్వ భవనాల వద్ద గ్రామ చివర ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించాలి. రైతుల కోసం ప్రతి రైతు తమ పొలంలో ఫారం ఫండ్ బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలి. ఉపాధి అవకాశాలు పండ్ల తోటల పెంపకం, బర్రెల షెడ్డు, గొర్రెల షెడ్డు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా సహాయం అందిస్తుంది. పంటల సూచన రైతులందరూ వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించడం జరిగింది. వివిధ రకాల పనులకు ప్రభుత్వం పూర్తి ఆర్థిక సహాయం అందిస్తుందని అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి, వార్డ్ మెంబర్స్ లింగం, దివ్య, సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి, టీ ఏ యాదయ్య, సీసీ హేమలత, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ కాశీ విశ్వేశ్వర బాల బ్రహ్మేంద్ర స్వామి గంగపూజోత్సవం

- 54వ వార్షికోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి
- ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్లు, స్థానిక నాయకులు

**పెబ్బేరు జులై29 నేషనలిస్ట్ వాయిస్**

శ్రీ కాశీ విశ్వేశ్వర బాల బ్రహ్మేంద్ర స్వాముల వారి 54వ వార్షిక గంగపూజోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పలువురు వార్డు కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజుల నుంచి ఆలయంలో స్వామివారికి, గంగాదేవికి విశేష అభిషేకాలు, అలంకరణలు, మంగళ హారతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం గంగపూజ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. 54 ఏళ్లుగా ఈ గంగపూజోత్సవాన్ని ఎంతో నిష్ఠతో, విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, భక్తులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ వార్డుల నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాటికొండ కృష్ణ శివ సాయి పర్వీన్ షకీల్. జమ్ములమ్మ .వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ బురమోని రాముల యాదవ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మోతే రాములు రణధీర్ రెడ్డి వినయ్ కుమార్ సునీల్ రెడ్డి చెనివిళ్ళ శివ. మిర్చి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించిన నిత్య నిర్మలాచల రాజయోగ ఆశ్రమం

- నిర్మలానంద మోతే బాల బ్రహ్మచార్యుల సేవలను స్మరించిన భక్తులు

**పెబ్బేరు జులై29 నేషనలిస్ట్ వాయిస్**



గురుపౌర్ణమి సందర్భంగా నిత్య నిర్మలాచల రాజయోగ ఆశ్రమంలో గురుపూజోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలోని అచల పీఠం వద్ద కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి విశేష ఆరాధనలు చేశారు.అనంతరం అచల పీఠం వ్యవస్థాపకులు, బ్రహ్మజ్ఞాని శ్రీ నిర్మలానంద మోతే బాల బ్రహ్మర్యుల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురువుల ఆధ్యాత్మిక సేవలను భక్తులకు వివరిస్తూ, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి తత్వాన్ని, కాలజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అనేక ప్రాంతాలను ఆధ్యాత్మిక చైతన్య కేంద్రాలుగా తీర్చిదిద్దిన మహనీయులుగా నిర్మలానంద మోతే బాల బ్రహ్మచార్యులను స్మరించారు.గురుపూజోత్సవంలో భాగంగా, హనుమాన్ దేవాలయం,అయ్యప్ప స్వామి దేవాలయం, షిరిడి సాయిబాబా దేవాలయాలం, చౌడేశ్వరి దేవి ఆలయం వరకు భక్తులు భక్తి గీతాలు, నామస్మరణలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సభలో బ్రహ్మంగారి చరిత్ర, ఆయన బోధనలు, అలాగే నిర్మలానంద మోతే బాల బ్రహ్మర్యుల సేవలను భక్తులకు వివరించారు. రాయలసీమ ప్రాంతంలోని అనేక గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా బ్రహ్మంగారి తత్వాన్ని ప్రచారం చేసి వేలాది మందిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించిన మహోన్నత గురువుగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి కీర్తనలు, నామసంకీర్తనలతో ఆశ్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను ఆశ్రమ నిర్వాహకులు మోతే రాములతో పాటు కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ గురుపూజోత్సవ మహోత్సవంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, సేవాదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముత్తంగి బ్రాంచ్లో గురు పూర్ణిమ వేడుకలు

**పటాన్ చేరు / నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా: పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో గురుభక్తి సంస్కారం విలువలను పెంపొందించే లక్ష్యంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముత్తంగి బ్రాంచ్లో గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచార్యదేవోభవ అనే భారతీయ సనాతన సంప్రదాయాన్ని ఆచారిస్తూ జ్ఞానం ,క్రమశిక్షణ, సంస్కారంతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్. రాజేష్ తెలుపుతూ తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులని సత్కరించి గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# గురువులను పూజించే సంస్కారం నేర్చుకోవాలి

- కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



గురువులను పూజించే సంస్కారాన్ని ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వ్యాస భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనగావించి గురు పౌర్ణమి వేడుకలు నిర్వించారు.అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఏ రంగం లోనైనా రాణించాలంటే గురువు తప్పనిసరని తెలిపారు. న్యాయవాద వృత్తిలో రాణించాలనుకునే వారంతా కూడా ఒక మంచి గురువును ఎంచుకుని వృత్తిలో నిష్ణాతులు కావాలని సూచించారు.న్యాయవాద వృత్తిలో 50 ఏళ్ల ప్రాక్టీస్ పూర్తి చేసుకున్న హన్మంతరావు,జీ. నారాయణ రెడ్డి, కే. మాదవరావు, కల్వకుంట్ల మనోహర్ రావ్ లను శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపిక ను అందించారు.ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు బొడ్ల గీతారాణి, బండ శివకుమార్,సాంస్కృతిక కార్యదర్శి బెజ్జెంకి శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ సుంకె దేవకిషన్, కమిటీ సభ్యులు మూడపల్లి అనురాద, చెల్లోజు భూమాచారి,బొజ్జ స్వామి కరుణశ్రీ,సీనియర్ న్యాయవాదులు కుసుంబ కృష్ణారావ్, తుమ్మనపల్లి లక్ష్మణ్ రావ్,కూర శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్కాని మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే నాయకులు

**కుత్బుల్లాపూర్, జులై 29(నేషనలిస్ట్ వాయిస్):**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే హెచ్ -143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని టి యు డబ్ల్యూ జే నాయకులు, పలువురు పాత్రికేయ మిత్రులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మారుతి సాగర్‌కు టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక వెంకట్ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ ప్రత్యేకంగా రూపొందించిన ఒక అందమైన ఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లింగస్వామి, రామకృష్ణారెడ్డి, టియుడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, బక్కని పాండురంగం, కే ఎస్ రాజు, నిరుడి శివ, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సేద్యపు కుంట స్థలాల పరిశీలన

**పెన్‌పహాడ్, జూలై 29 నేషనలిస్ట్ వాయిస్:**

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో( వి బి జి రామ్ జి ) భాగంగా చేపట్టనున్న సేద్యపు కుంట నిర్మాణ స్థలాలను బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, ఫారం పాండ్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ. జానయ్య మాట్లాడుతూ.. రైతులు తమ పొలాల్లో సేద్యపు కుంట ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలను కాపాడుకోవచ్చని తెలిపారు. భూగర్భ జలాల పెంపునకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, అర్హులైన రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద నిర్మించే ఈ ఫాంపాండ్లు వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. గ్రామాల్లోని రైతులు ఈ పథకంపై అవగాహన పెంచుకుని, తమ భూముల్లో వీటిని నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. గ్రామాభివృద్ధికి, రైతు సంక్షేమానికి తమ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక రైతులు పాల్గొన్నారు. నేషనలిస్ట్ వాయిస్



# సర్ ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

## - ఓటు హక్కును భద్రపరుచుకోవాలి

## - బి ఆర్ ఎస్ నాయకులు గోరటి వెంకటేశం

**ఇబ్రహీంపట్నం, 29 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల సమగ్ర సవరణ ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని , ఓటు హక్కును భద్రపరుచుకోవాలని బుధవారం రోజు నంది వనపర్తిలో సర్ నమోదు చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు గోరటి వెంకటేశం తెలిపారు. అర్హులైన పౌరులు తప్పిపోకుండా చూసుకుంటూ, మరణించిన, శాశ్వతంగా మార్చబడిన, నకిలీ, పౌరులు కాని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా భారతదేశం అంతటా ఓటర్ల జాబితాలు కచ్చితమైనవని నిర్ధారించడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లక్ష్యం అని, తప్పకుండా అందరూ ఈ ప్రక్రియను నమోదు చేసుకోవాలని, ఇది భారత పౌరుల యొక్క అందరి బాధ్యత అని అన్నారు. నంది వనపర్తి గ్రామంలో ఇప్పటివరకు దాదాపు 80శాతం మంది నమోదు చేసుకున్నారని బి ఎల్ ఓ లు తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నమోదు చేసుకోని 20శాతం ప్రజలు తప్పనిసరిగా ఆగస్టు 3వ తేదీ లోపు తమకు అందించిన ఓటర్ పారాలను పూరించి, స్థానిక బిఎల్ఓ లకు ఇవ్వగలరని కోరారు. ఏదైనా సమాచారం కావాలంటే గ్రామపంచాయతీ వద్దకు వచ్చి బిఎల్ఓ లను సంప్రదించాలని, తప్పనిసరిగా అందరూ సర్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.



# ఈ దేశంలోని యువత, విద్యార్థులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండను ప్రతిఘటించండి

## యువజన కాంగ్రెస్ శ్రేణులకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్జూలై 29:**







జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, 20 మండలాల్లో గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత పటిష్ఠం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటివరకు ముందుండి పోరాడారని, ఇదే పోరాట స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.దేశంలోని యువత, విద్యార్థుల గొంతును అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత లేవనెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కోరారు.అదేవిధంగా, విద్యార్థి-యువజన ఉద్యమాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణలోకి తీసుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని వేజండ్ల సాయికుమార్ హెచ్చరించారు. యువత సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు ఖలీల్, బాల గంగాధర్, కోటేష్, ఆదర్శ్ మరియు జిల్లా జనరల్ సెక్రటరీ లు కుక్కల మహేష్, బెల్లంకొండ శరత్ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ శ్రావణ్, జిల్లా యువజనకాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా, కొండూరి హృదయ్ కిరణ్ మరియు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ లు అంబటి ఈశ్వర్, నితీష్ కుమార్ సన్నీ, ఖైసర్, ఫారుక్, జంగం రాజేష్ మరియు మండల అధ్యక్షులు జనప్రియ కుమార్, రామకృష్ణ, అలకుంట నరసింహారావు, రాకేష్, సతీష్, నిమ్మల నాగేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కో-కో కోర్డినేటర్ పవన్ కుమార్ రాజు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి తరుణ్, దినేష్, మల్లెలి గాంధీ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయి పరిశీలన

## డ్రైనేజీ, వరద నీటి పారుదల పనులను వేగవంతం చేయాలి - అధికారులకు మేయర్ ఆదేశాలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలో బుధవారం కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో టూ టౌన్ సమీపంలోని నాలా, మంచిర్యాల్ చౌరస్తా నాలా, వి-పార్క్ సమీపంలోని నాలాతో పాటు నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన డ్రైనేజీ, వరద నీటి పారుదల పనుల పురోగతిని సమీక్షించిన మేయర్, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అత్యవసర చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు యంత్రాంగాన్ని వినియోగించి నీటి పారుదల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం, డీఆర్ఎఫ్ (ఐ=ఖీ) బలగాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు తమ భద్రత దృష్ట్యా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈరోజు 43వ డివిజన్‌లో గోడ కూలి పక్కన ఇంటి పై పడిపోగా గోడను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించి ప్రమాదాన్ని నివారించినట్లు తెలిపారు. నగరంలోని ఇతర ప్రమాదకర భవనాలు, గోడలను కూడా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్



అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని మేయర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో నగర ప్రజలు వెంటనే మున్సిపల్ కాల్ సెంటర్ నంబర్ ల98499 06694 లేదా తమ సంబంధిత డివిజన్ కార్పొరేటర్‌ను సంప్రదించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్ , పొన్నం లక్ష్మీ మొండయ్య , నునావత్ భాస్కర్ నాయక్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి పర్వ దిన సందర్భం గా సేవా కార్యక్రమాలు - లయన్ సేవా తరుణి ఆధ్వర్యం లో

**తొర్రూరు జూలై 29(నేషనలిస్ట్ వాయిస్)**

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు , సాయిబాబా ఆలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో భోజన సమయానికి విచ్చేసిన భక్తులకు మంచి నీటి సేవ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అవసరమైన మంచినీటి సేవకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవాతరుణి అధ్యక్షురాలు లయన్ ఎం. రేణుకా రెడ్డి గారు ఆర్థిక సహకారంతో అందించారు. అలాగే, సాయిబాబా ఆలయానికి రంగులు వేయించే కార్యక్రమాన్ని జీఈ టీ చైర్‌పర్సన్ డా. లయన్ వేలూరి శారద వారి ఆర్థిక సహకారంతో రంగులు వేయించడం జరిగింది.ఈ సేవా కార్యక్రమంలో జీఈ టీ చైర్‌పర్సన్ డా. లయన్ వేలూరి శారద సెక్రటరీ లయన్ నిత్య పాస్ట్ ట్రెజరర్ లయన్ వి. మంజుల లయన్ స్వరూపారాణి పాల్గొని కార్యక్రమము లో పాల్గొని విజయవంతం చేశారు



# బైక్ ప్రమాద బాధితుడికి గ్రూప్ సభ్యుల చేయూత

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

యునైటెడ్ హాండ్స్ గ్రూప్ సభ్యుడైన కొండేటి సతీష్ (మున్సిపల్ కార్మికుడు) ప్రమాదంలో గాయపడి కాలు విరగడంతో, ఆయన కుటుంబానికి గ్రూప్ సభ్యులు అండగా నిలిచారు. ప్రమాదవశాత్తు బైక్ స్కిడ్ కావడంతో సతీష్‌కు కాలు విరగగా, చికిత్స ఖర్చుల కోసం యునైటెడ్ హాండ్స్ గ్రూప్ సభ్యులందరూ స్వచ్ఛందంగా సహకరించి రూ.16,700 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో సభ్యులకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రూప్ సభ్యుల సహకారానికి సతీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్యూమరేషన్ ఫామ్‌లు త్వరగా బీఎల్‌వోలకు ఇవ్వాలి - తహసీల్దార్ నాగరాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జులై 29.**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పొడిగింపు మళ్లీ ఉండదని బయ్యారం మండల తహసీల్దార్ నాగరాజు స్పష్టం చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ ఫామ్‌లు త్వరగా బీఎల్‌వోలకు ఇవ్వాలని మండలంలోని ఓటర్లకు సూచించారు.ఫామ్ తీసుకున్న ఓటర్లు ఆగస్టు 3వ తేదీ వరకు గడువు ఉందని..కానీ వీటినన్నింటిని డిజిటలైజేషన్ చేయాల్సి ఉందన్నారు.ఈ నేపథ్యంలో సర్ ఫామ్‌లు సాధ్యమైనంత త్వరగా జులై 31 వరకు బీఎల్‌వోలకు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆగస్టు 3 వరకు ఆగితే.. డిజిటలైజేషన్ చేసే సమయంలో సర్వర్ డౌన్ అయ్యే అవకాశం ఉందని అన్నారు.ఓటు హక్కుకు,సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు.

# ఘనంగా రుక్మిణి కళ్యాణం

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**



తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానము నందు బుధవారం నాడు పౌర్ణమి సందర్భంగా రుక్మిణి కల్యాణం ఘనంగా జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసాగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

## - బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము

**ఇబ్రహీంపట్నం, 29 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఆరుట్ల గ్రామానికి చెందిన మద్దెల బాలమ్మ అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు దశదినకర్మ కార్యక్రమానికి అవసరమైన బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము మాట్లాడుతూ,పేదలకు భరోసాగా నిలబడమే బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం. పేద ప్రజల మేలు కొరకు నిరంతరం బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండేషన్ చైర్మన్ రామ్ రెడ్డి అండగా ఉంటారుఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్, ఫౌండేషన్ సభ్యులు. బి ఆర్ ఎస్, పార్టీ సభ్యులు సద్దాం, బర్మాల వెంకటేష్, సాతిరి వెంకటేష్, ఎండీ షకీర్, సంతోష్ రెడ్డి, అఖిల్, నికిల్, రాఖీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన

## - దగ్గరుండి జేసీబీతో డ్రైనేజీ పూడికతీత పనులు చేయించిన ప్రశాంత్ కుమార్ దిలీప్

**హుజురాబాద్/జమ్మికుంట జులై 29 నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి**

జమ్మికుంట పట్టణ పరిధిలో వర్షం కురిసినప్పుడు వరద నీటితో ఇబ్బందులు తలెత్తే ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పరిశీలించారు. పట్టణంలో చిన్నపాటి వర్షానికే త్వరగా నీటమునిగే హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు, హుజూరాబాద్ రోడ్డులోని శ్రీరామ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. శ్రీరామ హాస్పిటల్ ఏరియాలో వరద నీరు వెళ్లే డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర చెత్తాచెదారం ఇరుక్కుపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డుగా మారిన పరిస్థితిని ఆయన గమనించారు. వెంటనే మున్సిపల్ జేసీబీ వాహనాన్ని రప్పించి, తన సమక్షంలోనే డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పూడికతీత పనులు చేయించారు. వర్షాల వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్‌తో పాటు నాయకులు శ్రీపతి నరేష్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలకు కేరాఫ్ జీజీహెచ్

మరింత ఉన్నతవంతంగా తీర్చిదిద్దండి..
బాధ్యతయుతంగా సేవలందించండి..
వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలి..
రోగులకు ఇబ్బందులు రానీయద్దు..
ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి ..
అవసరమైన మరమ్మత్తులు చేయించండి..
కలెక్టర్ చిత్రా మిశ్రా..
ఆకస్మికంగా జిల్లా ప్రధాన ఆస్పత్రి తనిఖీ..
వైద్యాధికారులతో సమీక్ష..
జీజీహెచ్ అభివృద్ధిపై కలెక్టర్ దిశా నిర్దేశం .

**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

**జూలై 29:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. తనిఖీలో భాగంగా సదరం వేయిటింగ్ హాల్, ఫార్మసీ, సిటీ స్కాన్ విభాగం, ఆరోగ్యశ్రీ కౌంటర్, సీనియర్ సిటిజన్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, సర్జికల్ రూమ్, ఓపీ విభాగం, ఆపరేషన్ థియేటర్, ఎన్ఎస్‌డీ క్లినిక్, పల్మనాలజీ వార్డులను పరిశీలించారు. రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంసీహెచ్ మాదిరిగా రోగులు, వారి సహాయకులు కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో ఎక్కడైనా లీకేజీలు, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని టీజీఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, కనీస సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దని సూచించారు. ఫ్లోరింగ్, దెబ్బతిన్న గోడల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, వాటర్ స్టోరేజ్, విద్యుత్ పనులు, అంతర్గత రహదారులు, వైద్యుల గదుల్లో అవసరమైన సౌకర్యాలు, అదనపు బెడ్ల ఏర్పాటు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షపు నీరు ఆస్పత్రి ప్రాంగణంలో నిల్వ కాకుండా చర్యలు



తీసుకోవాలని, అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలని, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా ప్రతి వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ఆస్పత్రి నిర్వహణపై సమగ్ర సమీక్ష**

తనిఖీ అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఛాంబర్‌లో ఆర్ఎంఓ డాక్టర్ నవీనా, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వివరాలు, వారు పనిచేస్తున్న ఏజెన్సీలు, ఆస్పత్రి ఆదాయం-వ్యయాలు, నిధుల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి నెల, మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక ప్రాతిపదికన ఆదాయం-వ్యయాల బడ్జెట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి సంబంధించిన భవనాల అద్దెలు, అంబులెన్సులు, జనరేటర్లు, వైద్య పరికరాలు, ఏసీలు, సీసీ కెమెరాలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, ఆస్పత్రి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేను ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన బొద్దం శ్రీశైలం యాదవ్

**శంషాబాద్ . జూలై 29. నేషనలిస్ట్ వాయిస్ .**

ప్రజల పక్షాన పని చేసే పోలీసు అధికారులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ద షాపూర్ కాంటెస్టెడ్ సర్పంచ్ బుద్ధం శ్రీశైలం యాదవ్ అన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ ( పెద్ద షాపూర్ ) పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు బుద్ధం శ్రీశైలం యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తన అనుచరగానంతో కలిసి వెళ్లి ఇన్స్పెక్టర్ను శాలువా పూలమాలతో సన్మానించారు . ప్రజల మేలు కోసం పనిచేసే మంచి పోలీస్ ఆఫీసర్ గా సురేందర్ రెడ్డి గుర్తింపు తెచ్చుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యుడు కేశంపేట చంద్రకాంత్ యాదవ్, స్థానిక నాయకులు ఆర్ ఆంజనేయులు, జిల్లా నరేష్, బుద్ధం వినోద్ యాదవ్, రాపాకుల వంశీ, ఆవుల శ్యామ్, శేరి సాయికుమార్, అమడపురం మురళి, ఎర్ర నిఖిల్, కే రాజు, చాపల రాములు, కుక్కల వెంకటేష్, ఆవుల నారాయణ, బొద్దం మహేందర్ యాదవ్, కేశంపేట శేకర్ యాదవ్, బైరాగిని వీరేశం, ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో చండీ హోమం

## గురుపూజోత్సవం భక్తులతో కిటకిటలాడిన ఊట్ పల్లి శృంగేరి పీఠం

**శంషాబాద్, జూలై 29 , నేషనలిస్ట్ వాయిస్.**

గురు పూర్ణిమ సందర్భంగా శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఊట్ పల్లి శృంగేరి పీఠం దేవాలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. పవిత్రమైన గురు పౌర్ణమి కావడంతో ఓవైపు గురుపూజోత్సవ వేడుకలు, మరోవైపు చండీ హోమం నిర్వహిస్తుండడంతో పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ఆదిశంకరాచార్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుడితోపాటు శారదా మాత, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ ప్రధాన పూజారి హిమాన్షు భరద్వాజ్ ఆధ్వర్యంలో పండితులు చండీ హోమం నిర్వహించారు. ఆలయ మేనేజర్ సోమయాజుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం చండీ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.



# పేద కుటుంబానికి భరోసా

## - వైద్య చికిత్సకు రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**జులై 29, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అశ్వాపురం గ్రామం కాల్వ బజార్‌కు చెందిన చెట్టి రాంబాయ్ వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువైన ఎల్ఓసీ ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సకు ఇబ్బంది పడే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# యూత్ డిక్లరేషన్ ఎటుపోయే

## - ఎన్నికల ముందు హామీలు ఏమైయే
## - భారాస మండల యువజన నాయకులు, గద్దల రామకృష్ణ

**జులై 29, పినపాక ప్రతినిధి**

అశ్వాపురం: మండల కేంద్రంలో బుధవారం నాడు అశ్వాపురం మండల బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఇచ్చిన హామీలు ఎటుపోయే , అధికారంలోకి రాగానే ఇస్తానన 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ పెడతామని చెప్పిన మాటలు ఏమైపోయాయని, అదేవిధంగా ప్రతి నిరుద్యోగికి నెలకు 4000, 18 ఏళ్లు నిండిన విద్యార్థికి స్కూటీలు,యూత్ కమిషన్,విద్యార్థుల కు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు,పదవ తరగతి పాసయితే 10 వేలు, ప్రవేట్ కంపెనీల్లో 75,శాతం ఉద్యోగాలు, ఇలా చెప్పుకుంటూ పోతే, యూత్ కు ఎన్నికల ముందు 24 హామీలు ఇచ్చి ,హామీలు నెరవేర్చకుండా యువతను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ నకిలీ ప్రేమలను విసరటమే యూత్ డిక్లరేషన్ , ఇంత మోసం చేసిన కాంగ్రెస్ ను ఏమనాలో యూత్ ఆలోచించాలని ఆయన అన్నారు. యూత్ తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయిన సందర్భాలు ఉన్నాయని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యూత్ గట్టి గుణపాఠం చెప్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




# వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

## అత్యవసరం అయితేనే ఇండ్ల నుండి బయటకు వెళ్ళండి
## రుద్రంగి తాసిల్దార్ పుష్పలత

**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని ఎమ్మార్వో పుష్పలత విజ్ఞప్తి చేశారు వర్షాలు తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు గ్రామీణ ప్రాంతంలో పాడుతున్న వాగులు వంకలు కలవాట్లను దాటేందుకు ఎవరు సహించవద్దని అన్నారు వర్షాలు వల్ల రోడ్డు వంతెనలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని అకస్మాతిక వరదల వల్ల ముప్పు వాటిల్లేఅవకాశం ఉందని ఎమ్మార్వో తెలిపారు గ్రామీణ ప్రజలు తమ గొర్రెలు మేకలు పశు వులను మేత కోసం వాగుల వద్దకు లేదా చెరువులో వంగి పల్లె ప్రాంతాలకు తీసుకు వెళ్ళవద్దని కోరారు ముఖ్యంగా చిన్నపిల్లలను వృద్ధులను వరద నీటికి దూరంగా ఉంచాలని ప్రమాదకరమైన పరిస్థితులు ఏమైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - ఎంపిడివో దీపిక

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జులై 29.**

వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక ఎంపిడివో దీపిక అన్నారు.బుధవారం బయ్యారం మండలంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ ఆధ్వర్యంలో బయ్యారం అటవీ ప్రాంతంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దీపిక ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామస్తులు,విబి-జి రామ్ జి కూలీలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన ప్రాణవాయువును అందించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటలని అన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,ఏపివో సజన్,తమ్మిశెట్టి రామదాసు,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,పావని,స్వాతి,కవిత, నాయకులు వాసం రమణయ్య,ఆనంద్, సునీల్,సైదులు,పంజాల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత కలిగిన ఓటరు నమోదు కావాలి

## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,జులై 29.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఆ హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులు,కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు మరియు స్వయంగా ఫారమ్‌లు నింపలేని వారికి ప్రత్యేక సహకారం అందించి ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఓటర్లకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూలకంటి సీతారాం రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గారు ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ గింద్దంకుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుని శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో బొమ్మకంటి రాంబాబు, నిమ్మగడ్డ శివ,ప్రశాంత్,కారుబోతుల రామ్మూర్తి,చల్లసురేశ్,గూగులోత్ మహేష్,సూరం సుధాకర్ రెడ్డి,ఈసం వెంకటేశ్వర్లు,కేస నిరంజన్,బానోత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# జలకల ను సంతరించుకున్న చెరువులు కుంటలు

## ఒక్క వర్షానికి రైతుల కళ్ళల్లో ఆనందం

**ధర్మారం -నేషనలిస్ట్ వాయిస్ జూలై 29**

వర్షాకాలం ప్రారంభమైన నుండి ఆశించినంత వర్షాలు పడకపోవడంతో చెరువులు, కుంటలు ఎడారిని తలపించాయి. మంగళవారం రోజు రాత్రి నుండి కురిసిన వర్షానికి ధర్మారం ఊరగుంట చెరువు శీతాల చెరువు తోపాటు మండలంలోని అన్ని గ్రామాల చెరువులు కుంటలు చెరువులు కుంటలు జలకలను సంతరించుకున్నాయి. వర్షాల వల్ల నీటితో నిండి ఎంతో అందంగా మరియు కళకళలాడుతూ కనిపిస్తున్న చెరువు లను ,కుంటలను ప్రజలు చూస్తూ సంతోష వ్యక్తం చేస్తున్నారు. వరుణ దేవుడు కరుణించి ఎండిపోయిన చెరువులను, కుంటలను ఒకే వర్షం తో నీటితో నిండి కళకళలాడంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- రానున్న 36 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం...
- అన్ని శాఖల అధికారులు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి - జిల్లా కలెక్టర్ అంకిత్...

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 29, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రానున్న 36 గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. భారీ వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ కార్యస్థానాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, వాగులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటి ప్రవాహాన్ని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని సూచించారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షిత తాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అన్నారు . గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఆసుపత్రుల్లో వైద్య



సేవలకు ఆటంకం కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రసవ సమయం సమీపించిన గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులు లేదా గర్భిణీ వసతి కేంద్రాలకు తరలించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# శరవేగంగా మారెళ్ళ పాడు పంప్ హౌస్,పైప్ లైన్ నిర్మాణం

- ఆగష్టు 15 న ప్రారంభించటానికి ప్రయత్నాలు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 29, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భాగమైన మారెళ్ళ పాడు పంప్ హౌస్ నిర్మాణ పనులు పైపులైన్ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది, ఆగస్టు 15వ తారీకు ప్రారంభించడానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్నారు.అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్టు లో కీలక భాగం మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం. పినపాక నియోజకవర్గం లో 16,500 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు కుడి కాలువ పైప్ లైన్, అదనపు పంప్ హౌస్ లో నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఇటీవల మారెళ్ళ పాడు ప్రాజెక్టును సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగస్టు 15 కల్లా నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో అధికారులు పంప్ హౌస్ నిర్మాణం,మోటార్లను ఏర్పాటు చేయుట, పైప్ లైన్ ఏర్పాటు వంటి పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు.అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే ఆగస్టు 15వ తారీఖున మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభించే అవకాశం ఉంది.ఈ పథకం ద్వారా తరలించే గోదావరి జలాలు మొట్టమొదటగా రాష్ట్రంలో కాకతీయుల ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువుకు చేరుకుంటాయి.తద్వారా తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని కుందారం,చదలవాడ, ఊరవాయ కాలువల కింద ఉన్నటువంటి సుమారు ఆరువేల ఎకరాల సాగు భూములకు సాగు నీరు అందనుంది.ఎల్ –నినో ప్రభావంతో సాగు కష్టమవుతున్న తరుణంలో తుమ్మలచెరువు కు గోదావరి జలాలు తరలించిన నేపథ్యంలో ఆయకట్టు రైతులకు ఉపశమనం లభించినట్లు అవుతుంది.



# నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో అశ్వాపురంలో విస్తృత తనిఖీలు

- గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 29, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, అశ్వాపురం సిఐ ఎల్లయ్య సూచనల మేరకు బుధవారం అశ్వాపురం మండలంలో పోలీసులు గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గంజాయి సేవించడం, విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలపై వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా అనుమానిత ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాలు, కిరాణా దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌ను వినియోగించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయిని ఎక్కడ దాచి ఉంచినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అశ్వాపురం పోలీసులకు అందించాలని ప్రజలకు ఎస్ఐ రాజేష్ విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# కలెక్టర్‌ను కలవడానికి వెళ్తే పోలీసులతో అడ్డుకుంటారా?

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ఇదేనా ప్రభుత్వ సమాధానం?

సీఎం రేవంత్ రెడ్డి, కరీంనగర్ సీపీ తీరుపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫైర్

**కరీంనగర్/ హుజురాబాద్ జులై 29 నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి**



హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం, దళితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడానికి వెళ్తే వందలాది మంది పోలీసులను మోహరించి అడ్డుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులకు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన దళితబంధు రెండో విడతను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి అవసరాల కోసం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి హుజూరాబాద్‌తో పాటు కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ జిల్లాల రైతులకు నీరు అందించాలని కోరారు. నియోజకవర్గంలో పూర్తిగా దెబ్బతిన్న రహదారులను తక్షణమే పునర్నిర్మించాలని అన్నారు. ఈ ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం అందించడానికి వెళ్తే, ప్రభుత్వం భారీ ఎత్తున పోలీసులను మోహరించి అడ్డుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల కోసం, రైతుల కోసం, హుజూరాబాద్ ప్రజల కోసం కలెక్టర్‌ను కలవడానికి వెళ్తే కూడా సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ సీపీ ద్వారా పోలీసులను పెట్టి అడ్డుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల తరపున ప్రశ్నించే ప్రజాప్రతినిధులకు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సమాధానమని మండిపడ్డారు. దళితులకు, రైతులకు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకునే హక్కు లేదా అని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి వినిపించే హక్కును కూడా హరించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పోలీస్ శాఖ రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను ఉద్దేశించి సూచించారు. దొంగతనాలు, నేరాల నియంత్రణపై మరింత శ్రద్ధ చూపాలని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని అడ్డుకోవడం పోలీసుల బాధ్యత కాదన్నారు. హుజూరాబాద్ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో వ్యవసాయ పొలంలో ఇంకుడు గుంత ఉండాలి

పెద్ద తూప్రా తండా సర్పంచ్ మూడవత్ బిక్యా నాయక్

**శంషాబాద్. జూలై 29. నేషనలిస్ట్ వాయిస్**

. భావితరాల వారి కోసం భూగర్భ జలాలను పెంచాలంటే ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ప్రతి రైతు వ్యవసాయ పొలంలో ఇంకుడు గుంతలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని పెద్ద తూప్రా తండా సర్పంచ్ మూడవత్ బిక్యా నాయక్ సూచించారు . బిక్యా నాయక్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మన భావితరాలకు జలసిరి ఉండాలంటే మంచి ఆరోగ్యం కోసం ప్రాణవాయువు ఉండాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు విరివిగా మొక్కలు పెంచాలని సూచించారు. ఈ తరం ప్రజలు తమ పిల్లలకు ఇచ్చే సంపద స్వచ్ఛమైన గాలి పుష్కలమైన నీరు మాత్రమేనని ఆయన తెలిపారు . ఇంకుడు గుంతలు ఎన్ని ఎక్కువ నిర్మించుకుంటే భూగర్భ జలాలు అంత నిల్వ ఉంటాయని తద్వారా తాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించారు . ప్రభుత్వం చేస్తున్న సూచనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించి తమ భావితరాల వారికి కానుకగా ఇవ్వాలని బిక్య నాయక్ విజ్ఞప్తి చేశారు. మనిషి బ్రతకడానికి డబ్బులకన్నా స్వచ్ఛమైన గాలి నీరు ఎంతో అవసరం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారితో పాటు గ్రామ కార్యదర్శి అలివేలు లక్ష్మి, ఉప సర్పంచ్ కేతావత్ గోవింద్ నాయక్, పంచాయతీ సభ్యులు కేతావత్ సాలి, వడ్తే రాము, మూడవత్ భాస్కర్, మూడవత్ రవి నాయక్, కేతావత్ రమేష్, వడ్తే శైలజ రాందాస్ , మూడవత్ బుజ్జి లక్ష్మణ్, కారోబార్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఇళ్లలో మొక్కలు నాటుకోవడానికి వీలుగా మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు.




# కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు

- ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌జూలై 29**



ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ & కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న “నో బ్యాగ్ డే“ కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు. తదుపరి ఎన్ఎస్‌పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్యవరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్యవరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా తీగల శివకుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

పేదల ఆకలి తీర్చిన తీగల శివకుమార్

**శంషాబాద్. జూలై 29. నేషనలిస్ట్ వాయిస్.**

వ్యాస మహర్షి పుట్టినరోజు గురు పౌర్ణమి సందర్భంగా శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తీగల శివకుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ లో గురుపూజోత్సవాన్ని నిర్వహించిన అనంతరం బస్టాండ్ సమీపంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పంచవక్ష పరమాన్నాలతో పేదలకు కడుపునిండా భోజనాలను తీగల శివకుమార్ ముదిరాజ్ స్వయంగా వడ్డించారు. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న నిరుపేదలు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు కడుపునిండా భోజనం చేసి అన్నదాత సుఖీభవ అంటూ తీగల శివకుమార్ ముదిరాజును దీవించారు. ఈ సందర్భంగా శివకుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే అవకాశం కల్పించిన భగవంతుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మక్కురి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలి

- అవసరమైతే తప్ప బయటికి రావద్దు
- అశ్వాపురం తాసిల్దార్ సూర్య ప్రకాష్

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 29, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం:రానున్న 36 గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం మండల తాసిల్దార్ సూర్య ప్రకాష్ సూచించారు. భారీ వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు , భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, వాగులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకు వెళ్లకూడదని నీటి ప్రవాహాన్ని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు . అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షిత తాగునీటి కాచి చల్లార్చి తాగాలని ఆయన సూచించారు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని ఎమ్మార్వో సూర్య ప్రకాష్ సూచించారు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, తడిగా ఉన్నటువంటి కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని చిన్న పిల్లలను వాటి దగ్గరకు పోనివ్వకూడదని అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని ప్రజలందరూ అప్రమత్తంతో ఉండాలని ఎమ్మార్వో సూర్య ప్రకాష్ ఆదేశించారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్

**ఇబ్రహీంపట్నం, 29 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ గ్రామానికి చెందిన కాకి జ్ఞానేశ్వర్ గౌడ్, తండ్రి.కాకి శ్రీనివాస్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకి శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ ధైర్యాన్ని కల్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్
RNI : TGTEL/25/A4284
తెలుగు దిన పత్రిక



# చీదెళ్ళలో కమ్యూనిటీ సోక్ పిట్ స్థల పరిశీలన, మార్కింగ్

**పెన్‌పహాడ్, జూలై 29. నేషనలిస్ట్ వాయిస్:**

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా బుధవారం కమ్యూనిటీ సోక్ పిట్ ( ఇంకుడు గుంత) నిర్మాణానికి స్థల పరిశీలన చేసి, మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. జానయ్య, ఏపీవో రవి హాజరయ్యారు.గ్రామ సర్పంచ్ వరికలు పద్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి గ్రామంలోని పలు వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి, సోక్ పిట్ నిర్మాణానికి స్థలాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి భూగర్భ జలాలను పెంచడానికి ఇంకుడు గుంతల నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మురుగునీరు రోడ్లపైకి రాకుండా ఇంకుడు గుంతలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ), వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మేడిపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కూతాడి నరసింహ కి ఘన నివాళి

### ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం వజ్రేష్ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 29**

మేడిపల్లి మాజీ సర్పంచ్‌గా, మాజీ ఎంపీటీసీగా ప్రజలకు విశిష్ట సేవలందించిన కూతాడి నరసింహ బుధవారం నాడు ఉదయం పరమపదించారు. వారి మరణవార్త ఎంతో బాధాకరం.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి, పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.



# శ్రీ జానకి హోమ్స్ కాలనీలో ఘనంగా చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 29**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ కాచవాని సింగారం శ్రీ జానకి హోమ్స్ కాలనీలో ఘనంగా చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. కాలనీలోని నివాసితులందరూ ప్రతి ఇంటింటికి చెట్ల మొక్కలు తీసుకువెళ్లి వారి వారి ఇంటి ఆవరణలో చెట్ల మొక్కలు నాటారు. ఈ చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమంలో కాలనీవాసుల సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.




# బోనాల వేడుకలకు ముస్తాబైన ఆర్బి నగర్ అమ్మవారి దేవాలయం

### - భక్తుల సహకారంతో కొత్త హంగులు సంతరించుకున్న ఆలయం

**శంషాబాద్, జూలై 29, నేషనలిస్ట్ వాయిస్**

. ఆషాఢ మాసంలో నిర్వహించే అమ్మవారి బోనాల వేడుకలకు ఆర్బి నగర్ లోని అమ్మవారి దేవాలయం ముస్తాబయింది . తెలంగాణ సాంప్రదాయ ప్రకారం ప్రతి వీధిలో ప్రతి వాడలో నిర్వహించే బోనాల ఉత్సవానికి ఆర్బి నగర్ అమ్మవారి దేవాలయం కొత్త రూపుదిద్దుకున్నది. చిన్న గోల్కొండ మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్. ఉదయ భాస్కర్ రెడ్డి, ఆలయ ప్రాంగణంలో టైల్స్ వేయించారు. గ్రూపు సభ్యులు కాలనీవాసుల సహకారంతో ఆలయం సుందరంగా తీర్చిదిద్దారు. ఆర్.బి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గ సభ్యులు బస్తీవాసుల సహకారంతో ఆలయ ప్రాకారం పై నవదుర్గ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మరోవైపు ఫ్లోరింగ్ ను సైతం అందంగా తీర్చిదిద్దారు. ఆదివారం జరిగే బోనాల వేడుకలకు ఆలయం ఆకర్షణీయంగా సుందరంగా లైట్ల ఏర్పాట్లతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాన్ని ముస్తాబు చేయడానికి సహకరించిన దాతలకు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన కాలనీవాసులకు సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం బస్తీ వాసులందరూ కలిసికట్టుగా బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు.



# ఓటును కాపాడుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత: మాజీ మేయర్ అమర్ సింగ్

### ఓటు హక్కు అత్యంత విలువైనది మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 29**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తమ ఓటును కాపాడుకోవడం, ఓటర్ల జాబితాలో తమ పేరు సరిగా నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 10వ డివిజన్ బుద్ధనగర్ సాయి బాబా దేవాలయం వద్ద నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని వారు పరిశీలించి, ఓటర్ల నమోదు మరియు సవరణ ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడంతో పాటు, జాబితాలో ఉన్న తప్పులను వేగంగా సరిదిద్దేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.అలాగే కేంద్రానికి వచ్చిన స్థానిక ప్రజలు, యువతకు ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ గజ్జల కాంతం, డివిజన్ ఇన్‌చార్జ్ బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కేడిసిసి బ్యాంకు మెట్ పల్లి శాఖ ఈ కేవైసీ కార్యక్రమానికి విశేష స్పందన

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ జూలై 29**

బ్యాంకు ఖాతాలకు ఈ-కేవైసీ పూర్తి చేసి, ఆధార్ అనుసంధానం చేయాలని ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో, కేడీసీసీ బ్యాంకు మెట్ పల్లి మేనేజర్ రేవంత్ కుమార్ ఆధ్వర్యంలో సిరి పూర్ గ్రామంలో ప్రత్యేక బ్యాంకింగ్ సేవల శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ది, రైతు రుణాలు, పెన్షన్లు, సబ్సిడీలు, డీబీటీ నగదు బదిలీలు ఎలాంటి అంతరాయం లేకుండా అందాలంటే ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని మేనేజర్ రేవంత్ కుమార్ సూచించారు.ప్రభుత్వ రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు ఖాతాల ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నందున, సిర్పూర్ గ్రామంలో నిర్వహించిన ఈ ప్రత్యేక క్యాంపులో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ బ్యాంకు ఖాతాలను నవీకరించుకున్నారు. అవసరమైన పత్రాలను పరిశీలించి అర్హులైన ఖాతాదారుల ఈ-కేవైసీని అక్కడికక్కడే పూర్తి చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ రేవంత్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి ఖాతాదారుడు తన ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, మొబైల్ నంబర్‌తో సమీప బ్యాంకు శాఖను సంద్రించి ఈ-కేవైసీని తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి. దీంతో ప్రభుత్వ పథకాల నగదు నేరుగా ఖాతాలో జమ కావడంతో పాటు భవిష్యత్తులో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సిహెచ్ . శ్రీనివాస్ , పి..నవ్య ,రజిత ,పాక్స్ సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సి రిపూర్ గ్రామ ప్రజలు క్యాంపుకు విశేష స్పందన చూపినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.



# సార్వత్రిక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

### జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్బ్రెడ్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న బోనాల సబ్ సెంటర్‌లో బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక టీకాల కార్యక్రమం (ఖ్బా)ను జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్బ్రెడ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా టీకా సెషన్ నిర్వహణ, వ్యాక్సిన్ నిల్వ, కోల్డ్ చైన్ నిర్వహణ, లబ్ధిదారుల నమోదు, టీకాల వినియోగం, మదర్ & చైల్డ్ ప్రొటెక్షన్ కార్డుల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి గర్భిణి, శిశువు, చిన్నారికి జాతీయ టీకా షెడ్యూల్ ప్రకారం అన్ని టీకాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గ్రామస్థాయిలో టీకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, టీకాలకు గైర్హాజరైన లబ్ధిదారులను గుర్తించి వారికి వెంటనే టీకాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టీకా సెషన్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (ఐంఖ) డా. సంపత్‌కుమార్, ఎఖజివి నవీన, ఏఎన్ఎంలు, సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# యజ్ఞ వరాహస్వామి దేవాలయ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని ప్రసిద్ధ యజ్ఞ వరాహస్వామి దేవాలయంలి లో దేవాలయ వెబ్‌సైట్‌ను నగర మేయర్ లికొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలందించడంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఎంతో ఉపయోగకరమని మేయర్ పేర్కొన్నారు.దేవాలయ వెబ్‌సైట్ ద్వారా భక్తులు ఆలయ కార్యక్రమాలు, పూజా వివరాలు, సేవలు మరియు ఇతర సమాచారాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, లిమాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్, లికార్పొరేటర్ తోట అనిల్‌లి, లిదేవాలయ కమిటీ సభ్యులులి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు వెబ్‌సైట్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏదుల మండలానికి నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం మంజూరు!!

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషికి మరో గుర్తింపు!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఏదుల మండలానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. అద్దె భవనంలో/శిథిలావస్థలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్ టి నేమ్.428, ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఏదుల మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు ఈ నూతన భవనం నిర్మాణంతో ప్రజలకు ఒకే చోట మెరుగైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రెవెన్యూ శాఖ మంత్రి గారికి ఎమ్మెల్యే గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# చిల్డ్రన్ హోమ్ నుంచి ఇద్దరు బాలికలు అదృశ్యం

### - గోడ దూకి పారిపోయిన ఇద్దరు బాలికల కోసం పోలీసులు గాలింపు

**సుల్తానాబాద్ జూలై-29 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్‌లోని మార్కండేయ కాలనీ లో చిల్డ్రన్ హోమ్ నుంచి ఇద్దరు బాలికలు గోడ దూకి పారిపోయిన ఘటన చోటుచేసుకుంది. పదహారు సంవత్సరాలు, ఎనిమిది సంవత్సరాల వయస్సు గల ఇద్దరు బాలికలు మంగళవారం రాత్రి సమయంలో చిల్డ్రన్ హోమ్ నుంచి వెళ్లిపోయినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనపై చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన బాలికల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పైన ఫోటోలో ఉన్న బాలికల గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే సుల్తానాబాద్ ఎస్ఐ 8712656511, సుల్తానాబాద్ సీఐ 8712656510 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు..

# తెలంగాణ పోలీసుల సహకారంతో సి.బి.ఐ.టి లో 'షీల్డ్ 2.0'

### - పోష్ చట్టంపై అవగాహన సదస్సు

**నార్సింగి, జూలై 29 (నేషనలిస్ట్ వాయిస్).**

గండిపేట మండలం పరిధిలోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కళాశాలలో, తెలంగాణ పోలీసుల మహిళా సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో 'షీల్డ్ 2.0' సౌహార్దత, సమగ్రత, సాధికారత, చట్టపరమైన అవగాహన మరియు గౌరవం పేరిట ప్రత్యేక అవగాహన సదస్సును 2026 జూలై 30, గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు సీబీఐటీ క్యాంపస్‌లోని అసెంబ్లీ హాల్‌లో నిర్వహించనున్నారు. 2013 మహిళా ఉద్యోగుల లైంగిక వేధింపుల నివారణ చట్టం (పోష్ యాక్ట్, 2013) పై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇంటర్నల్ కమిటీ మరియు చైతన్య సురక్ష - ఉమెన్ సేఫ్టీ క్లబ్ సంయుక్తంగా, తెలంగాణ పోలీసుల 'సాహస్' ఉమెన్ సేఫ్టీ వింగ్ సహకారంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 'సాహస్' టీమ్ హెడ్ ఆసియా షర్మిణ్ ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. అలాగే లీగల్ కౌన్సెలర్ సూర్య కీర్తి పోష్ చట్టంలోని చట్టపరమైన నిబంధనలు, ఫిర్యాదులపై పరిష్కారాలు మరియు విద్యా సంస్థల బాధ్యతల గురించి వివరిస్తారన్నారు. విద్యార్థులు మరియు సిబ్బందికి సురక్షితమైన, వేధింపులు లేని క్యాంపస్ వాతావరణాన్ని సృష్టించడమే తమ ప్రధాన ప్రాధాన్యత అని సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు పేర్కొన్నారు. ఈ సదస్సుకు అధ్యాపకులు, విద్యార్థులు, పరిపాలనా సిబ్బంది, ఇంటర్నల్ కమిటీ సభ్యులు హాజరుకానున్నారు.

# ఖమ్మం ఆటోమొబైల్ మార్కెట్ లోకి టాటా సియారా ఇ వి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్జూలై 29**

బుధవారం ఖమ్మం లో టాటా మోటార్స్ వారు తమ సక్సెస్ మోడల్ అయిన టాటా సియారా నుండి కొత్తగా టాటా సియారా ఎలక్ట్రిక్ కార్ ను తమ అధీకృత డీలర్ అయిన వెంకటరమణ మోటార్స్ ద్వారా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య చేతులమీదుగా విడుదల చేయడం జరిగినది ఈ సందర్భం గా ముఖ్య అతిథి ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని కోరారు. మన ఖమ్మం ప్రజలు టాక్స్ లు సకాలం లో కట్టి ఖమ్మం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ ఈవీ వాహనాలు వాడటం వల్ల పొల్యూషన్స్ కూడా చాల వరకు నగరం లో తగ్గుతున్నది అని అన్నారు. వివిసి గ్రూప్ చైర్మన్ & ఎండీ వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి మాకు టైం కేటాయించి వచ్చిన ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య కి ధన్యవాదములు చెబుతూ, ఈ టాటా సియారా ప్యాసింజర్ వేరియంట్ లలో మార్కెట్ లో సేల్స్ పరంగా ఒక ట్రెండ్ సృష్టిచినది అని అన్నారు. అలాగే ఈ టాటా సియారా ఇ వి కూడా కస్టమర్ల ఆదరణ పొందుతుంది అని నమ్ముతున్నాము అని అన్నారు .ఈ టాటా సియారా ఇ వి 63 కె డబ్ల్యూ హెచ్ & 75కె డబ్ల్యూ హెచ్ ల బ్యాటరీ సామర్థ్యం తో , ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 665 కిలోమీటర్లు రేంజ్ వస్తుంది అని అన్నారు, ఒకసారి 120కె డబ్ల్యూ ఛార్జింగ్ ఛార్జ్ చేస్తే 20 నిమిషాలలో 80 % వరకు ఛార్జ్ అవుతుంది అని అన్నారు. ముఖ్యం గా బ్యాటరీ పై మొదటి కస్టమర్ కు 15 సంవత్సరాల వారంటీ లభ్యమవుతుంది అని అన్నారు. బూట్ స్పేస్ 622 కెపాసిటితో , ట్రిపుల్ స్క్రీన్ డాష్ బోర్డు 12 .30 అంగుళాల వెడల్పు కలిగిన సెంటర్ మరియు ప్యాసింజెర్ డాష్ బోర్డు కలిగి , డాల్ బీ ఆటోమోస్ , 12 జె బి ఎల్ స్పీకర్ లు కలిగి , సెఫ్టీ పరంగా 06 ఎయిర్ బాగ్స్ తో , 540 డిగ్రీ అండర్ ఫ్లోర్ కెమరాతో , క్యూ డబ్ల్యూ హెచ్ అనగా క్వాడ్ వీల్ డ్రైవ్ టెక్నాలజీ తో లభిస్తుంది అని అన్నారు. ఈ టాటా సియారా ఇ వి ఎక్స్.షోరూమ్:రూ. 18 .79 లక్షల నుండి ప్రారంభమై 05 వేరియంట్ లలో లభ్య మవుతుంది అని అన్నారు. ఈ సందర్భముగా మా వెంకటరమణ మోటార్స్ టాటా కస్టమర్ ల కొరకు క్విక్ సర్వీస్ కూడా మా అన్ని సర్వీస్ సెంటర్ లలో లభ్యమవుతుంది అని , ప్రీమియం కస్టమర్ ల కొరకు సెపరేట్ బే లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ఈ అవకాశాన్ని మా వెంకటరమణ కస్టమర్లు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమములో సంస్థ డైరెక్టర్స్ విశాల్ మరియు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు






# గురుపౌర్ణమి, జాతీయ పులుల దినోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన త్రివేణి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్జూలై 29**

గురువుల గొప్పతనాన్ని చాటుతూ, జాతీయ జంతువు పులిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది అంటూ,ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్‌లో గురుపౌర్ణమి మరియు జాతీయ పులుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, గురువులు విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకులని, పులులు పర్యావరణ సమతుల్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువుల నుండి ఆశీస్సులు పొందగా, పులుల సంరక్షణపై అవగాహన కల్పించే ప్రసంగాలు, పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వివిధ విభాగల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు అధికారులు కృషి చేయాలి

## - లింగాల మండల సర్వసభ సమావేశంలో ఎమ్మెల్యే - అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్‌కర్నూల్, జులై 29 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో బుధవారం సర్వసభ సమావేశం నిర్వహించారు ఇట్టి సర్వసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సర్పంచులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని. నిరుపేదలు కాని వారికి మంజూరు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒకటో విడత మంజూరైన ఇల్లు మొత్తం పూర్తి చేయాలని. ఎక్కడైతే ఇంకా గ్రామాలలో పూర్తికాని ఇల్లు ఉంటే వారి ఇండ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించి నిర్మించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. బిల్లులు రాకుండా లబ్ధిదారులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని అన్నారు . గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు పక్కదారి పట్టిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తామని , గ్రామాలలో సమస్యలు లేకుండా అందరు కూడా కృషి చేయాలని అన్నారు. కొన్ని గ్రామాలలో లక్షలాది నిధులు మంజూరైనప్పటికీ అట్టి నిధులు పక్క దారి పడుతున్నాయని నా దృష్టికి వచ్చిందని ఆ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు ఆదేశిస్తారని అన్నారు. గ్రామాలలో అర్హులైన ప్రతి వృద్యాప పెన్షన్ మంజూరు చేయాలని. వీడో పెన్షన్ మంజూరు చేయాలని. గ్రామాలలో ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా ఉండరాదని సూచించారు. గ్రామాలలో అధికారులు సమయపాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలో ఉన్న వసతి గృహాలలో విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని మండల అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వసతి గృహాలు తనిఖీ చేసి జిల్లా అధికారులకు నివేదికలు పంపాలని కోరారు. రాత్రి వేళలో వసతి గృహాలలో బస చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం భోజనం అందజేసే విధంగా ప్రజా ప్రతినిధులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాబోయే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఎంపీడీవో . మరియు ఎంపీ ఓ చూడాలని.





అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు. డివిజనల్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి. సూపర్డెంట్ కృష్ణయ్య. సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్. సింగిల్ విండో చైర్మన్ జంబుల హనుమంత్ రెడ్డి. ఆర్డబ్ల్యూఎస డి ఈ. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. తాసిల్దార్ బి వెంకటేష్. వ్యవసాయ అధికారి అనిల్. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఆర్ ఐ అనిల్. ఆర్ ఐ ఇందిరా. జి పి ఓ లు. పంచాయతీ కార్యదర్శులు. గ్రామాల సర్పంచులు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైదర్షాకోట్ లో ముగిసిన సెకండరీ గ్రేడ్ టీచర్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు శిక్షణ

**నార్సింగి,జూలై 29,(నేషనలిస్ట్ వాయిస్).**

గత మూడు రోజులుగా గండిపేట మండలంలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కోర్సు రెండో విడత శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో గండిపేట మండల విద్యాశాఖ అధికారి వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయుల నుద్దేశించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బోధనతో పాటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువుతో పాటు సమాజంలో ఎలా జీవించాలనే విషయాలపై విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి పాఠశాలలోనూ, ప్రతి విద్యార్థికి చేరేలా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, ప్రతి విద్యార్థి ఆన్‌లైన్ యూడైస్ పరిధిలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థుల మార్కులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పేరెంట్స్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా ప్రగతిని క్రమం తప్పకుండా తెలియజేయాలని సెకండరీ గ్రేడ్ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, సునీల్ కుమార్, రిసోర్స్ పర్సన్లు, ఆర్పీలు కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్, ఎంఐఎస్ రాఘవేందర్, సీఆర్పీ సుదర్శన్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి సందర్భంగా మహాన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న అల్లే సాయి కిరణ్ రూపాదేవి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్జూలై 29**

ఖమ్మం సారథినగర్ 48వ డివిజన్ గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ సాయి జ్ఞాన మందిరం సందర్భంగా అల్లే సాయి కిరణ్ రూపాదేవి ఘనంగా జరిపిన మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమము పాల్గొన్న సోడా చైర్మన్ పువ్వల్ల దుర్గప్రసాద్ నగర అధ్యక్షుడు దీపక్ చౌదరి మార్కెట్ చైర్మన్ హనుమంతరావు గ్రంథాలయం చైర్మన్ ఖాదర్ బాబా అలాగే భక్తులు 48 డివిజన్ అధ్యక్షులు భోజడ్ల సత్యనారాయణ ఆలయ చైర్మన్ గోపయ్య నరసయ్య నాగేశ్వరరావు ఉపేందర్ జోగుపర్తి ఉపేందర్ హరీష్ సారంగపాణి జహీర్ రవి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు నాయకులు ఇతరులు కూడా అన్నదాన అల్లే సాయి కిరణ్ రూపాదేవి బుధవారం సమయం: ఉదయం 12.30 కి స్టార్ట్ చేయటం జరిగింది చాలా అద్భుతంగా కార్యక్రమం జరిగింది అల్లే సాయి కిరణ్ రూపాదేవి గార్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు అల్లే సాయి కిరణ్ రూపాదేవి (48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్)




# నేడు జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పీ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 29**

గురువారం రోజున వేములవాడ, సిరిసిల్ల లో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా బుధవారం రోజున సాయంత్రం సిరిసిల్ల లోని రగుడు బై పాస్ జంక్షన్,బస్ షెల్టర్ ప్రాంతాలను, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ట్యాంక్ బండ్ పార్క్ ప్రాంతాలను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.



# జగిత్యాలలో ఏ ఎస్ఐ నుంచి ఎస్ఐ గా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు

**జగిత్యాల టౌన్ జులై 29:(నేషనలిస్ట్ వాయిస్ ).**

జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీ వెంకటేశ్వర్లుకు ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంచాలని సూచించారు.




# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు పరిశీలించిన బీజేపీ నేత డాక్టర్ జీవి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్జూలై 29**

గురువారం శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు. గోంగూర వెంకటేశ్వర్లు , వివేకానంద సేవా సమితి చైర్మన్ మోత్కూరి నారాయణరావు , భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు. రుద్ర ప్రదీప్ , ఖమ్మం నగర గౌడ సంఘం అధ్యక్షులు. బంధం హనుమంతరావు కలిసి ఆగస్టు 1వ తేదీన ప్రారంభం కానున్న సూర్యాపేటదేవరపల్లి 460000 రూపాయలతోటి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను సందర్శించారు. భారత్‌మాల పరియోజనలో భాగంగా నిర్మితమవుతున్న ఈ అత్యాధునిక నాలుగు లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఖమ్మం మీదుగా హైదరాబాద్ విశాఖపట్నం మధ్య దూరం సుమారు 162 కిలోమీటర్లు తగ్గనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాణిజ్యం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మరియు ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుంది. దేశ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక వసతుల కల్పనకు విశేష ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను అమలు చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు. అభివృద్ధే లక్ష్యం వికసిత్ భారత్ దిశగా మరో ముందడుగు."



# నేడు రాజన్న సిరిసిల్ల ,కరీంనగర్ జిల్లాల్లో పర్యటించనున్న రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 29**

కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఉదయం 8:00 గంటలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు కురవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి వరుణ యాగం నిర్వహిస్తారు. ఉదయం 9:00 గంటలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో కలిసి స్వామి వారిని దర్శించుకున్న తర్వాత గుడి చెరువు ట్యాంక్ బండ్ పార్క్ ప్రారంభిస్తారు. ఉదయం 9:30 గంటలకు వేములవాడ లో తిప్పాపూర్ బస్ స్టేషన్ పునరుద్ధరణకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10:30 గంటలకు సిరిసిల్ల నియోజకవర్గంలోని రగుడు బైపాస్ జంక్షన్ ప్రారంభిస్తారు. అనంతరం రగుడు జంక్షన్ వద్ద నూతన బస్ షెల్టర్ ప్రారంభం చేస్తారు. ఉదయం 11:00 గంటలకు ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో కలిసి జిల్లా కలెక్టరేట్ ×ఋాజ లో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు కరీంనగర్ పట్టణంలో సిటీ బస్ సర్వీసులను ప్రారంభిస్తారు.






PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656